"[illegible], బిజాపూరు రాజు ఇస్మాయిల్ [illegible] నుండి [illegible] యాజు [illegible] ఆదిల్ షా [illegible]) [illegible] నుండి [illegible] యజమానుని గౌరవించినట్లు, [illegible] తన [illegible] పెట్టలేదు. మరియొక ఖజానా భాగమునకు "ఖజానా దుర్గిషా" అని పేరు. ఆ మహమ్మదు [illegible]

సతిఖానిం అను నామెను బహ్మనీ యువరాజున కిచ్చి పెండ్లి చేసెను, మఱియొక విషయమును మఱవ పోకూడదు. తిరుగఁబడిన అమీరు లందఱిలో ఒక యూసుఫ్ అదిల్‌షా తప్ప మఱి ఎవ్వరును ప్రారంభములో తన పేరుతో "షా" అను బిరుదును చేర్చుకొనలేదు. అయితే కొందఱు మహమూదుషా చనిపోవువఱకు "అమీరు సల్తనత్ బహ్మనీ" అను బిరుదుతో మాత్రము తృప్తిఁజెందియుండిరి.

9. మొట్టమొదట అ దఱికి ముందు "షాహి" బిరుదును వహించినవాఁడు యూసుఫు అదిల్‌ఖాన్, బీజాపూరు తరఫు దారుఁడు. అతని పాలకుఁడైన ఖాజా జహాను మహమూదు గవాను చనిపోయిన తరువాత, అతఁడు బీజాపూరు వెళ్ళి "యూసుఫు అదిల్‌షా" అను బిరుదు పేరును పెట్టుకొని, రెండు వందల సంవత్సరములవఱకు దక్కను స్వాతంత్ర్యము మిక్కిలి శోభతో నిలిచి యుండునట్లు రాజ్యము స్థాపించెను. యూసుఫ్ అదిల్‌షా విద్వాంసులలోఁ బ్రగణ్యుఁడు కవీశ్వరుఁడు. అతని వ్రాత అందముగ నుండును. సంగీతములో ఆరితేఱినవాఁడు. బీజాపూరు కోటలోని దివ్యమైనభవనములను ఇతఁడే కట్టించెను. అవి నేటివఱకు దక్కను కీర్తిని చాటించునట్లు కట్టఁబడి యున్నవి. ఇతని కాలములో యితని రాజ్యము గుల్బర్గా, షోలాపూరు

నుండి గోవా రేవు కోటనుండు వ్యాపించి యుండెను. విజయ నగరాధీశుఁడైన నరసింహరాయలను రాయచూరును ముద్గలును పట్టుకొనినపుడు యూసుఫ్ యితనిని వోడించుటకు తానే స్వయమే వెళ్ళి, జయించి మళ్లునప్పుడు మహమూదుషా బహమనీకి నానా విధములైన బహుమతులను పంపెను. యూసుఫ్ కాలములోని ముఖ్యమైన సంగతి, క్రీ. శ. 1498 లో వాస్కోడగామ అను పోర్చుగీసు నావికుఁడు, ఆరేబియా దేశస్థుఁడైన అబ్దుల్ మజీదు తోడ్పడఁజూపఁగా ఆఫ్రికా ఖండములోని దక్షిణాగ్రముచుండి మలబారు సముద్ర తీరమునకు వచ్చి చేరుట. బీజాపూరు సైన్యము గోవానుండి రెండుమూడు సారులు ఓడిపోయినను, తుదకు యూసుఫ్ చనిపోగా, [illegible] లు ఆదిల్‌షాయొక్క సలామికొఱకు [illegible] అల్బుకర్కు తరుణమున వాస్కోడగామ గోవా రేవును పట్టుకొనెను. ఈ కోట ముట్టమొదటి యూరోపియను వర్తక స్థానముగా కట్టఁబడెను. ఇంత విశాలమైన దేశములో ఒక్క వర్తక స్థానమునకు ఎంత ప్రాముఖ్యముండఁ గలదు? ప్రారంభములో నిష్ఫలులైనప్పటికిని యీ ఫిరంగీలు ధైర్యము వదలక పనిచేసిరి. తరువాత తుదకు ఆంగ్లేయులు, ఫ్రెంచివారు హిందూదేశములో తమ రాజ్యమును స్థాపించి తీరిరి.

56

10. ఇరువది [illegible] రాజ్యమేలిన తరువాత [illegible] అల్లా షా మరణించెను. ఇతని ఆలవాట్లు నడ [illegible] సుగుణములు [illegible] తమమైనవి. ఇతనికి [illegible] [illegible] వారితో [illegible] [illegible] [illegible] బిరుదు [illegible] [illegible] బిరుదు పేరు [illegible] [illegible] ఇతడు బుద్ధిశాలి [illegible] [illegible] [illegible] తరువాత [illegible] ఎవరియు [illegible] [illegible] షా రాజాయెను. [illegible] [illegible] [illegible] తన [illegible] [illegible] [illegible] మత [illegible] [illegible] [illegible] షా [illegible] తన [illegible] ఇతని [illegible] [illegible] [illegible] ఒకతి [illegible] [illegible] గారకుమారుని [illegible] మఱి యొకతె, [illegible] మూసుషా యొక్క ఆఱవ కుమారుని పెండ్లి యాడెను.

12. ఇద్దిగో [illegible] అహ్మదుషా [illegible] యొకరు [illegible] బహమనీ అను బిరుదుతోడు [illegible] [illegible] కాలములో [illegible] [illegible] దేశములకు [illegible] వ్యాపించెను. సుల్తాను [illegible] షా [illegible] [illegible] రాని [illegible] ప్రసిద్ధి జెను, అయితే, అతని సుశీలమును చూచి మహమూదుషా బహమనీ

నుండి గోవా రేవు కో డెక్కను యొక్క స్వాతంత్ర్యము ... విజయ 55

నగరాధీశుఁడైన నరసింహ రాయలు

లును ... తన రాయ ...

... వెళ్ళి ... డక్కనుకు పరిపాలన ...

నానా ... ఆదరణతో సత్కరించెను.

ములలో ... క్రీ.శ. 1498 లో పాండి

గామ అను పోర్చుగీసు

11. ఇది ... దేశస్థుడైన

... మజీదు తో ... బహారీ,

ముచ్చట. ... దక్షిణ

ముచండి ... తన రాజ్యాధి

... చేరుట.

పూర్వ ... తండ్రి మలిక్ హసన్,

... సారులు ఓడి

... కొన్ని

ఆదిల్‌షా ... (ప్రధాన మంత్రి)గా

ణము ... యున్నాడు. ... హసను

... తరువాత ... మంత్రి

విశాల ... హసను ... అప్పుడు

నిజాముల్ ముల్కు, జన్నీరునకు ... సుబే

దారుఁడు) నియమించఁబడెను. ... తాను

... యీ ఫిరంగులు

బీదరుకు వెళ్ళి ... కొదట

జన్నీరువద్ద తన ... తన మీఁదికి

మును ... పంపఁబడిన బీదరు సైన్యమునుకూడ ఓడిం

చెను. ఇట్లు తాను స్వతంత్రించి కూర్చుండెను. అప్పుడు

నిజాముల్ ముల్కునకు ఉత్తమ మిత్రానుభోగి; దైవభక్తిగలవాఁడు.

బహుశా యితని సుగుణములవలననే యితడు ఇంత ఉన్నత పదవికి రాగలిగెను. తన యాజమానుడు బహ్మనీకి ఎప్పుడుగాని గౌరవము తూఫ్రుటను సమ్మతించకపోలేదు. తనకు "నిజాముల్ముల్కు" అను బిరుదు మాత్రము ఉండిన చాలునని తృప్తిజెంది యుండెను. ఇతడు బుద్ధిశాలి, పట్టుదలగలవాడు తన విశాల దృష్టివలన తన సైన్యములోనుండిన ప్రతిసిపాయి యొక్క లోటుపాట్లను తాను ఎఱిగియుండెను ఖడ్గముత్రిప్పి పనులను కత్తితో చేయు పనులను జనులు తన రాజ్యములో చక్కగ నేర్చుకొనునట్లు చేసెను. తన రాజధానియైన అహ్మదు నగరమును మిక్కిలి రమ్యముగ నుండునట్లు అలంకరించెను. వైభవములో దానికి సమానము చుట్టు ప్రక్కల దొరకుట దుర్లభముగ నుండెను. ఇతని కొడుకు బుర్హాను తన పేరునకు ముందు "నిజామ్ షా" అను బిరుదును చేర్చుకొనెను. గొప్ప గొప్ప పండితుల యెడను, విద్వాంసుల గౌరవముతో ప్రవర్తించెనవాడు.

12. ఇదిగాక రెండు సుభాల అధికారులు తమ మట్టుకు తాము స్వతంత్రులయిరి. ఒకరు బిరారుకు అధిపతి; మఱియొకరు గోల్కొండకు అధిపతి. గోల్కొండ రాజ్యమును సుల్తాను కులీ ఖాజా కుతుబుద్దీను తహారాని స్థాపించెను. అయితే అతని సుశీలమును చూడు: మహమూదుషా బహ్మనీ

జీవించియుండినంతవఱకు తన యజమానుడును పాలకుడును అయిన వాని మాటను వినుచూ వచ్చెను. తాను జీవించి యుండువఱకు అందఱు "బడా మలిక్" అనుప్రియమైన పేరుతో అతనిని స్మరించుచుండిరి. తన నేర్పరి తనముచేతనే తన రాజ్యమును గోదావరి నదివఱకు వ్యాపించునట్లు చేసెను. ఇతని తరువాత వచ్చినవారుకూడ నూటడెబ్బది అయిదు సంవత్సరములవఱకు గొప్పవైభవముతో రాజ్యము నేలిరి. సుల్తాను కులీ వలెనే బరారుకు మొదటి రాజు ఫతేయుల్లా ఇమాదుల్ముల్కుకూడ తన జీవితములో నెప్పుడైనను "పాదుషా" అను బిరుదును తన పేరుతో కలుపుకొనలేదు. అయితే యితని కొడుకు అలాయుద్దీన్ ఇమాదుషా మొట్ట మొదట తన నాణెములను వాడుకలోనికి తెచ్చి తన పేరును ఖుత్బాలో చదివించెను.

13. పై నుదహరించబడినట్లు యీ రాజులందఱు యేదో ఒక విధముగ పేరుకైన నిజముగ బీదరు యొక్క బహ్మనీ రాజును తమ యజమానునిగ భావించుచుండిరి. క్రమ క్రమముగ బహ్మనీ రాజుయొక్క బలము తగ్గుచూ వచ్చి తుదకు కాసింబరీదు చేతిలోను అతని కుమారుడు అమీరు బరీదు చేతిలోను అతడు కేవలము ఒక కీలుబొమ్మ అయెను. ఏలననగా బహ్మనీరాజు కొన్ని తరుణములలో బరీదుల ధాన్యమునుండి తాను విడుదల కోరుచుండెననియు, తన

యితఁడు పొరుగువారిని యెందు నిమిత్తమై ఆశ్రయించుచుండె ననియు మనకు తెలియుచున్నది. రెండవ అహ్మదుషా తన తండ్రి మహమూదుషా కంటె కూడ ఎక్కువ నిష్ప్రయోజకుడాయెను. ఎల్లప్పుడు విషయాసక్తుఁడై, రాజకీయ విషయ నిర్వాహణమంతయు అమీరు బరీదుకు ఒప్పగించి తాను వ్యర్థముగా కాలము గడపుచుండెను. తత్ఫలముగ అమీరు బరీదుయొక్క బలము మునుపటికంటె కూడ హెచ్చినది. రెండవ అహ్మదుషాను, అతని తరువాత వచ్చిన వలీయుల్లాను అమీరు బరీదు చంపివేసెను. కడపటి బహ్మనీ రాజు కలీముల్లా. ఢిల్లీ నూతన చక్రవర్తి జహీరుద్దీను మహమ్మదు బాబరు (క్రీ. శ. 1526 లో ఇతఁడు పానిపట్టు మైదానములో హిందూస్థానమును జయించియుండెను.) వద్దకు ఇస్మాయిలు ఆదిల్‌షా బుర్హాను నిజాంషా, సుల్తాను కులీ కుతుబ్‌షా, తమ తమ రాయబారులను పంపుకొనిరని ఎఱిగి, గతిలేని కలీముల్లాకూడ బాబరుకు ఒక దరకాస్తు పంపుకొనెను. అందులో యీ రీతిగా మనవి చేసెను. "ప్రభూ, నా బానిసలు నా సేవకులు నా రాజ్యము నపహరించి నన్ను దాసునిగఁ జేసివేసిరి. తాము దక్కనుకు దయచేసిన యెడల, తమరికి బరారు, దౌలతాబాదు కానుకముగా నిచ్చెదను." ఈ సంగతి అమీరు బరీదుకు తెలియఁగానే కలీముల్లాను వెంటాడుటకు ప్రారంభిం

చెను. బహ్మనీల కడపటి రాజునకు మొదట బిజాపూరునకు, అచ్చటినుండి అహ్మదు నగరమునకు పలాయనము కావలసి వచ్చెను. ఇప్పుడుకూడ "బహ్మనీ" పేరునకు ఉండిన మర్యాదను బట్టి యీ ఆధారువులేని రాజునకు బుర్హాను నిజాంషా గొప్ప గౌరవమును జూపెను. కాని కలీముల్లా బహ్మని అల్పాయువుచేత క్రీ. శ. 1527 లో, అనగా బాబరు పానిపట్టు యుద్ధమందు విజయమొందిన ఒక సంవత్సరమునకు తరువాత మరణించగా "బహ్మనీ" పేరు శాశ్వతముగ చరిత్రనుండి నశించిపోయెను.

అధ్యాయము ౮.

దక్కనీ రాజ్యములు.

నూరుద్దీను జహాంగీరు చక్రవర్తుల మరణమువఱకు.

(క్రీ. శ. 1527 — క్రీ. శ. 1628)



బహ్మనీలను నాశనము చేసిన తరువాతకూడ బరీదీరాజులు ఎక్కువ ప్రాబల్యమేమియు సంపాదించలేదు. ఈ బరీదీ వంశమువారు యిన్ని దినములవఱకు బీదరుయొక్క స్వాతంత్ర్యమును నిలువఁబెట్టఁగలిగియుండుటకు నిజమైన కారణమేమనగా వీరి ఇరుగు పొరుగువారు, అనగా బీజాపూరు, గోల్కొండ అహ్మదునగరము రాజులు ఒకరితో నొకరు యుద్ధము చేయుచుండుటయే. అమీరు బరీదు ముప్పది యెనిమిది యేండ్లు రాజ్యమునేలెను. ఈ కాలములోఁ నొకతూరి ఆదిల్‌షాహీయొక్క సైన్యములు ఉదయగిరి యుద్ధములో ఇతనిని ఓడించి బీదరు కోటను పట్టుకొనిరి. అమీరుబరీదు నిషాలో మునిగియుండగా పట్టుఁబడి ఇస్మాయిలు ఆదిలుషాయొక్క సన్నిధానమునకు తీసి

కొని పోఁబడెను. అయితే ఇస్మాయిలు దయాళువుగాన ఉద్యోగస్థుల సిఫారసు ననుసరించి, అమీరు బరీదు బతిమాలుకొనుటను జూచి, యితనికి బీదరు, దాని చుట్టుబట్టున నుండు గ్రామములను తిరిగి యిచ్చి వేసెను. ఈ కాలములో కొందఱు బీదరు రాజులు తమ మేలు కీడు నెఱుఁగలేనంత మంద బుద్ధిఁగల వారుఁగ నుండిరి. దిన దినము ప్రభుత్వముయొక్క బలము తగ్గుచు వచ్చుచుండెను. అమీరు బరీదుకు తరువాత అతని తనయుఁడు అలీ బరీదు సింహాసనమెక్కెను బీదరులో యితని సమాధి చూడఁదగినది. అలీకి తరువాత యీ రాజ్యము క్షీణించుటకు ప్రారంభించెను. తుదకు ఇతఁడు మరణించిన ఇరువది అయిదు ఏండ్ల లోగానే అనగా క్రి. శ. 1609 లో బీదరును ఆదిల్షాహి కంపించునట్లు చేసెను.

2. ఇచ్చట బరారులో అలాయుద్దీను ఇమాదుషాకు తరువాత అతని కొడుకు దరియా ఇమాదుషా సింహాసనమెక్కెను. కానియితని కాలములోసూచించఁదగిన విషయములు ఏవియును లేవు. దరియా చనిపోయినతరువాత అతఁని తనయుడు బుర్హాను ఇమాదుషా రాజాయెను. బుర్హాను మిక్కిలి చిన్న వయస్సు బాలుఁడైనందున ప్రభుత్వపు కర్మము అతని ప్రధాన మంత్రి తుఫావలుఖాను చేతికి చిక్కెను. ఇతఁడు బుర్హానును ఖైదీగాఁ జేసెను, మఱియుతానే రాజ్యము నేలసాగెను.

అయితే మోసమునకు స్థలముకీను సంభవించుటగదా! అహ్మదు నగరాధీశుఁడైన ముర్తుజా నిజాంషాకు ఇమాదుషాహీ వంశస్థులు బంధువులు. ఎప్పుడు యితని అధికారమును తుఫా వలుఖాను లక్ష్యపెట్టలేదో అప్పుడే అతఁడు బరారు మీదికి దండెత్తి క్రీ. శ. 1574లో అతని రాజ్యమునంతయు పూర్తిగా తన అహ్మదు నగరము రాజ్యములో కలుపుకొనెను.

3. ఇప్పుడు బహ్మనీ రాజ్యమునకు మూడు శాఖలు మిగత యున్నవి. ఒకటి బీజాపూరు, మఱియొకటి గోల్కొండ, మూడవది అహ్మదు నగరము. దక్కనులోని అల్లరులు అంతఃకలహములు, యుద్ధములు, దుర్మార్గతనము, యివన్నియు దక్కను క్షీణదశకు కారణమై, యిట్టి క్షీణదశలోకూడ, రాజ్యము ఎంత చెడిపోవుచున్నను, యీభూమి ఎట్టి మహనీయులకు జన్మస్థానమైనదియు, అమహనీయులు హిందూ దేశము నందు పుట్టినందులకు దేశము మిక్కిలి గర్వించఁదగియున్నదని నీవు ఎఱుగఁగలవు.

గోల్కొండ : ఎంతవఱకు యీ రాజ స్థాపకుడైన సుల్తాను కులీ కుతుబుల్ ములుకుయొక్క యజమానుఁడు సుల్తాను మహాముదుషా బహ్మనీ బ్రతికించియుండెనో అంతవరకు తన స్వాతంత్ర్యమును బహిరంగపఱచలేదు. ఈరాజుమిక్కిలి మంచి

వాడు, ఉత్తమ ప్రభువు. ఇతఁడు చాలాకాలము రాజ్య మేలెను. ఈసమయములో రాజ్యము గొప్ప అభివృద్ధిని గాంచి నది, అయితేయితని కుమారుఁడు జంషీదు తానురాజగుటకు ప్రయత్నించుచుండెను. తుదకు కుట్రచేసి యితడుతనతండ్రి సుల్తాను కులీని గోల్కొండలో హత్యచేయించెను. తానున్నయ ముగ రాజాయెను. ఇతని కొన్నిసంవత్సరముల పరిపాలనలోనే అంశాంతి ప్రబలి, అమీరులు సుల్తాను కులీ చిన్న కొడుకైన ఇబ్రహీం కులీని గోల్కొండ సింహాసనముమీద గూర్చుండఁ బెట్టిరి. ఇతఁడు యిదివఱలో తన అన్నయొక్క దుర్మార్గతన మునకు భయపడి విజయనగరమున శరణుఁజొచ్చి యుండెను. ఇప్పుడు అమీరులు అతనిని రప్పించి మిక్కిలి వైభవముతో అతనికి పట్టాభిషేకము చేసిరి. ఇబ్రహీం గోల్కొండ రాజులలోఁ నెల్ల మిక్కిలి గొప్పవాఁడుగఁ నెన్నఁబడు చున్నాడు. తనకు ఉపకారము చేసిన విజయనగరాధిపుని దర్బారులో తాను నేర్చుకొనిన తెలుఁగు భాషను ఎన్నడును మఱవలేదు. తాను రాజైన తరువాతకూడ యీభాషనుఅతఁడు చక్కగ పోషించుచుండెను. అతఁడు జనప్రియుఁడు, విశాల హృదయుఁడు, విద్వాంసుల నాదరించువాఁడు. ఈ ఇబ్రాహీం కుతుబ్ షాహీ కాలములోనే గోల్కొండ కోటకు ప్రస్తుతస్థితి ఏర్పడినది. ఇతని కాలములోనే హైదరాబాదునకు సికింద్రా బాదునకు మధ్యనుండు దివ్యమైన హుసేన్ సాగరమును నరో

వరము నిర్మించఁబడెను. ఇతని కాలములోనే గోల్కొండ యొక్క సంపదను గుఱించిన ప్రఖ్యాతి దూర దేశములకు వ్యాపించెను. తురుష్కస్థానము, అరబ్బిస్థానము, పారసీకము, యీ దేశపు వర్తకులు యిచ్చటికి వచ్చి వ్యాపారము చేయఁ మొదలిడిరి.

4. <u>అహ్మదు నగరము</u> : అహ్మదు నగరముయొక్క స్థితిని గూర్చి వినుము. బుర్హాను నిజాంషాయొక్క పట్టాభిషేకమును గుఱించి ఇదివరకే చదివితివి. ఇతఁడు "బామనుషా" బిరుదును వహించెనుగదా. కాని వాస్తవముగ నితడు గుజరాతుయొక్క బహదరుషా వాలీకి మిక్కిలి భయపడియుండెను. ఒకానొకప్పుడు బహద్దూరుషా దండయాత్రలో ఇతఁడు అతనిని అణచలేకపోయెను. అహ్మదు నగరము యితనికే ఒప్పగించెను. ఇతని కాలములోనే జహీరుద్దీన్ బాబరు చక్రవర్తి క్రీ. శ. 1526 లో ఘుడటి పానిపట్టు యుద్ధములోఁ జయించి ఢిల్లీని పట్టుకొనెను అటు తరువాత ఆగ్రా, లాహోరు, రాజపుత్ర స్థానమువఱకు వ్యాపించిన ప్రదేశమును జయించి ఉత్తర హిందూస్థాన మంతటిలో తనపతాకము ఎగురునట్లు చేసెను. బాబరుకు తరువాత అతని కొడుకు హుమాయూను చక్రవర్తి ఆయెను ఆతఁడు గుజరాతును జయించి తన ప్రతినిధిని బుర్హాను నిజాంషా వద్దకు పంపెను. అతనికి గొప్పమర్యాదతో స్వాగత

మివ్వబడెను. బుర్హాను చనిపోయిన తరువాత యితని కుమారుడు హుసేన్ నిజాంషా సింహాసన మెక్కెను.

5. బీజాపూరు : బీజాపూరులో యూసుఫ్ ఆదిల్‌షా తన రాజ్యములోను సైన్యములోను గొప్ప మార్పులను చేసెను. తన రాజ్యములో ఫార్సీ భాషకు బదులు ఉర్దూభాషను రాజభాషగాఁ జేసెను.

పైఁజెప్పఁబడినట్లు ఉదయగిరి యుద్ధములో ఇస్మాయిలు శివరు సైన్యములను ఓడించి కొన్ని రోజులవరకు ముదకకోటను బహ్మనీ రాజధానిగఁజేసికొని యీనగరముయొక్క పురాతన వైభవము పునరుద్ధరించెను. ఇతనితరువాత యితని కుమారుడు మల్లూ ఆదిల్‌షా సింహాసనమెక్కెను. కాని కొన్ని రోజులలోనే తన చెడ్డ నడతలచేతను దుష్ట కార్యములచేతను గొప్పవారికి, పేదవారికి, అందరికిని యీయాదు అసహ్యము కలుగునట్లు చేసికొనిన కారణముచేత యితని నాయనమ్మ బూబూజీఖానం యితనిని రాజ్యభ్రష్టునిగాఁ జేసి యితని తమ్ముఁడు ఇబ్రాహీం ఆదిల్‌షాను సింహాసన మెక్కించెను. ఇతఁడు మాల్గుజారీ కచ్చేరీలోను సైన్యము లోను మహారాష్ట్రులను, యితరజాతివారిని ఎక్కువగా నియమించెను. ఒక బ్రాహ్మణుని తనమంత్రిగా నేర్పఱచుకొనెను. ఇబ్రాహీమునకు ఇరు పక్కలనుండి

విపత్తుడుండెను. ఒకటి యితని సోదరుఁడు అబ్దుల్లా పోర్చు గీసులతో కలియుటకు గోవాకు వెళ్ళియుండెను. మఱియొకటి గోల్కొండ అహ్మదు నగరము రాజులు యితని రాజ్యము మీఁదికి దండెత్తు ఉద్దేశముతో విజయ నగరాధీశుఁడైన రామ రాయనితో కలిసి సంధిచేసికొనిరని అతఁడు వినియుండెను. అయితే యితఁడు యిరుపక్షములవారిని ద్వేషించినను అబ్దు ల్లాను పోర్చుగీసులను ఓడించెను. ఈరీతిగ తన రాజ్యమును పరాధీనము కాకుండ రక్షించియుండెను. విద్యలను సరసత్వ మును పోషించెను. ఇతని కాలములోనే బీజాపూరులోని దివ్య మైన జామె మసీదునకు శంకుస్థాపనఁ జేయఁబడెను. ఇబ్రా హీమునకు తరువాత యితని కొడుకు అలీ అదిల్‌షా సింహాసన మెక్కెను.

6. అలీ ఆదిల్‌షా దక్కనుయొక్క గొప్ప రాజులలోఁ నొకఁడుగా నెన్నదగినవాఁడు. ఇతని కాలములో బీజాపూరు యొక్క కీర్తి నలుదిక్కుల వ్యాపించెను. ఇతని ప్రేరేపణము వలననే బహ్మనీరాజులు తమలో నొకటి కొకటికి ఉండు ద్వేషమును వదలి అందఱు ఒకటియై తమ శత్రువైన విజయ నగర సామ్రాజ్యమును జయప్రదముగ ఓడించిరి. ఇతని కాల ములోనే బీజాపూరు ప్రపంచములోని విద్వాంసులకును పండి తులకును (ఆశ్రయస్థానము) కేంద్రి మాయెను. ఇతని దాన

ధర్మము దాతృత్వము పారసీకము తూరాను వఱకు వ్యాపించి యుండు ప్రదేశమునంతయు సురక్షితముగఁ నుంచెను. కాని తనకుగాను మిక్కిలి తక్కువ ధనమును వ్యయపఱచుచుండెను. డాంబికములేని విధముగ తనజీవితమును గడవుచుండెను. సాదా బట్టలను తొడుగుకొనుచుండెను. తానే ఒక గొప్పవిద్యార్థి. తన అంత్యకాలమువఱకు వ్రాత చదువు అంటే అతనికి ఎక్కడ లేని ఉత్సాహాలము. తనతండ్రి ప్రారంభించిన జామెమసీదును తాను పూర్తిఁజేసెను. తన ప్రజల సౌఖ్యము కొఱకు బిజాపూరులో కాలువలద్వారా గొట్టములద్వారా ప్రతిబాట లోను ప్రతిఇంటిలోను నీటివసతులను కల్పించెను. శతాబ్దములు గడచిపోయిన తరువాత నేటికిని అలాగే అవి చెక్కుచెదరక ఉన్నవి. ఇతరమతస్థులతో అతఁడు స్నేహభావముతో మెలఁగు చుండెను. అతని సైన్యములో ప్రతి జాతివారును ప్రతి మత స్థులును ఉద్యోగములోఁ నుండిరి.

7. <u>విజయ నగరము</u> : అలీ ఆదిల్‌షా కాలములో బహుశా అన్నిటికంటె ముఖ్యమైన విషయము విజయనగ రాపజయము. విజయనగర సామ్రాజ్య భాగములను బిజా పూరు, మిగిలిన యితర డక్కను రాజ్యములు తమలో పంచు కొనిరి, యూసుఫ్ ఆదిల్‌షా కాలమునుండి విజయనగరము చక్కని అభివృద్ధిలోఁ నుండెను. విజయ నగరా ధీశుఁడైన కృష్ణ దేవరాయఁడు ఇతనివద్దనుండి రాయచూరును ముద్గలును తీసి

గొనియుండెను. కృష్ణదేవరాయల తరువాత యితని రాజ వంశము క్షీణించసాగెను. అచ్యుతుఁడు రామదేవుఁడు సింహాసనారూఢుఁడాయెను. అప్పుడు విజయనగర సామ్రాజ్యము యొక్క కీర్తినలుదిశల వ్యాపించెను. ఈ రామదేవునిదర్బారులోనే ఇబ్రాహీం తన తండ్రిసుల్తాను కులీని గోల్కొండలో హత్యఁ జేయించి తాను శరణుఁ జొచ్చెను. అచ్చట పూర్తిగా ఏడు ఏండ్లు నివసించెను. రామరాయని కుమారుఁడు చని పోగానే అలీఆదిల్షా తాను స్వయముగ విజయనగరమునకు వెళ్లి రామరాయని పరామర్శించెను. ఇతనికి రాజు సుస్వాగత మొసగెను. కాని యీ ప్రయాణములోనే రామరాయఁడు తనకు సరిసమానముగ గౌరవము చూపలేదని అలీఆదిలుకు తోచెను. ఇతని విషయములో రామదేవుఁడు గొప్పఅహంభావముతోను, గర్వముతోను ప్రవర్తించెనని యితని మనస్సులో బాగుగ నాటుకొన్నది. రామరాయని గర్వము దక్కనులోని యితర రాజులకు కూడ విసుగు పుట్టించెను. అప్పుడు అందఱు తమతమ అనేకకలహములను జగడములను విడిచి పెట్టి ఒకటిగ కలిసికొనుటకు యోచించిరి. అట్లు ఒకటిగ చేరి రామరాయని లొంగఁదీయవలెనని తీర్మానించిరి. హుసేన్ నిజాంషా తనముద్దుకుమార్తె చాంద్బీబీని అలీ ఆదిల్షా తనసోదరి హదియా సుల్తానాను హుసేను కుమారుఁడు షహజాదా ముర్తజాకునుయిచ్చి పెండ్లి చేయునట్లు

నిశ్చయించిరి. మఱియు అలీబరీదుషాకును ఇబ్రాహీం కుతుబ్‌షాకును యీ సంఘములో చేరుటకు ఆహ్వానము పంపవలసినట్లు తీర్మానించిరి. మొట్టమొదటికి యీ రెండు వివాహములు అతివైభవముతో జరిగెను. ఒక వధువు అహ్మదునగరమునకును, మఱియొక వధువు బీజాపూరునకును వెళ్ళిరి. తదనంతరము అలీ ఆదిల్ రామరాయనికి యీలాగు చెప్పి పంపెను. "నా తండ్రి కాలములో విజయనగరమువారు ఏ కోటలను పట్టుకొనిరో ఆ కోటలను మాకు తిరిగి యిచ్చివేయుము." రామరాయలు రాయబారులను మర్యాదతో గౌరవించలేదు, పౌరుషముగ మాటలాడెను. తుదకు సైన్యములన్నియు క్రీ. శ. 1565 లో తల్లికోటలో విజయనగర సైన్యము మీద పడి, విజయనగర సామ్రాజ్యమును పూర్తిగా నశింపజేసిరి. మరియు నా ప్రదేశములను తములో తాము పంచుకొనిరి.

8. తల్లికోట యుద్ధమునకు తరువాతనే అహ్మదునగరాధిపుడగు హుసేన్ నిజాంషా చనిపోయెను. ఇతని తరువాత యితని కుమారుడు మొదటి ముర్తుజా నిజాంషా రాజాయెను. తన ప్రభుత్వ ప్రారంభదశలోనే బీరారు రాజ్యమును జయించి, అచ్చటి రాజవంశమును నశింపజేసి, ఆ రాజ్యమును తన రాజ్యములో కలుపుకొనెను. తన కుమారుడు మీరాను హుసేనుకు ఇబ్రాహీం ఆదిల్‌షా యొక్క

సోదరి ఖదీజ సుల్తానాను యిచ్చి పెండ్లి చేసెను. అతి వైభవముతో పెండ్లి జరిగెను. వధువు యొక్క డోలీతో కూడ ముర్తుజా యొక్క సోదరి చాంద్‌బీబీ తన సోదరుని చాలకాలమైన తరువాత సందర్శించుటకు అహమ్మదునగరమునకు వచ్చెను. ఈ కాలములో బాబరు చక్రవర్తియొక్క మనుమడు, అనగా హుమాయూను కుమారుడును, హిందూస్థానపు మొగలాయి చక్రవర్తులలోనెల్ల గొప్పవాడునునగు అక్బరు చక్రవర్తి ఢిల్లీ సింహాసన మెక్కెను. తన దూరదృష్టిచేతను వివేకము చేతను తన ప్రజలనందరిని తాను ప్రేమించుటయేగాక, తనను ప్రేమించునట్లు చేసికొనెను; అనగా తనవారిగాఁ జేసికొనెను. అనేక ఉపాయములచేత అక్బరు చక్రవర్తి వివిధ జాతుల వారిలో ఐకమత్యమును కల్పించెను.

9. ముర్తుజ హుసేనుకు తరువాత అతని కొడుకు మీరా హుసేను సింహాసన మెక్కెను. అతఁడు నిర్దయాత్ముఁడైనందున అతి త్వరలో చంపఁబడెను. అమీరులు ఒక సభచేసి అందులో యితని పినతండ్రి బుర్హాను కుమారుఁడు ఇస్మాయిలును సింహాసన మెక్కించునట్లు తీర్మానించిరి. అలాగే అమీరులు అతనిని చెఱనుండి విడిపించి "ఇస్మాయిలు నిజాంషా" అను బిరుదులో సింహాసన మెక్కించిరి. ఇతని తండ్రి బుర్హానుఁడు అక్బరు దర్బారులో శరణుఁజొచ్చి యుండెను. తన కుమా

రుఁడు రాజగుట యితని కిష్టములేక యుండెను. కాబట్టి తాను తిరిగివచ్చి తన కుమారుని తావుగా తానే రాజయెను. తన నాలుగు సంవత్సరముల పరిపాలనము మిక్కిలి శాంతముగ గడచెను. అహ్మదు నగరము యొక్క పోయిన వైభవమును మగల నెలకొలిప్పి, దానిని రెట్టింపుగా ప్రకాశింపజేఁయ యత్నించెను. బుర్హాను చనిపోయిన తరువాత అతని చిన్న కుమారుఁడు ఇబ్రాహీం సింహాసన మెక్కెను. కాని అతఁడు కొన్ని నెలలు మాత్రమే రాజ్యమేలెను. ఒక యుద్ధములో తన బాణమే తనకు తగిలి తన్ను తుదముట్టించెను.

10. ఇబ్రాహీం చనిపోగానే అహ్మదునగరములో గొప్ప అల్లకల్లోలము బయలుదేరెను. ఇది యెల్లప్పుడు క్షీణదశను సూచించును. ఇబ్రాహీంయొక్క కొడుకు బహాదరు కేవలము ఒకటిన్నర సంవత్సరము వయస్సు గల బాలుఁడు దీనిని జూచి వివిధములైన మంచివారు చెడ్డవారు సామ్రాజ్యాధికారమును కోరిరి. కొందరు అమీరులు బహాదరు రాజు అని చాటించిరి. కొందరు అహ్మదు అను వానిని రాజుగఁ జేసిరి. మరికొందరు ఢిల్లీనుండి అక్బరు చక్రవర్తిచే ఆ తరుణమున మాల్వాకు సుబేదారుగా నియమింపఁబడిన తన కుమారుఁడు మురాదును అహ్మదు నగరమునకు రమ్మని ఆహ్వానించిరి తత్క్షణమే షాజాదా మురాదు తన్న ముగలాయి రాజ

పుత్రుల సైన్యముతో అహ్మదు నగరముయొక్క ప్రహరిగోడ ముందర వచ్చి ముకాము చేసెను; "ఇంటిలోని పోరు యింతింత గాదయ్యా" అన్నట్లు అహ్మదు నగరము అంతఃకలహము లలో మునిగి యుండెను. మొగలాయి సైన్యముతో నిలిచి యుద్ధము చేయువారు లేరైరి. ఇట్టి సదర్భమున నిజాంషాహీలు తమలో ఐకమత్యమును ఏకీభావమును లేనిచో తాము ఏమియు చేయజాలమని ఎరిగి తుదకు అందరు ఒకటైఅయి బహాదరును సింహాసన మెక్కించి అతనిని మనలి నాయనమ్మ చాంద్‌బీబీ అతని సంరక్షకురాలుగ నియమించిరి. చాంద్ బీబీ అహ్మదు నగరముకొరకు తన ధైర్య సాహసములను జూపి తన ప్రాణమునకు తెగించి పోరాడిన విషయమునకై మన మెంతి గర్వించినను గర్వింపవచ్చును. స్వయముగ కవచ మును ధరించి, చేత ఖడ్గమును బూని ఆమె యుద్ధరంగమున యుద్ధసన్నద్ధురాలాయె. నాలుగు గంటలసేపు తీవ్రముగ యుద్ధము జరిగెను. తుదకు మొగలాయి సైన్యము సొలసలసి వచ్చెను. షాజాదా మురాదు స్వయముగ, చాంద్‌బీబీ సుల్తా నాతో సంధి చేసికొనెను. అహ్మదు నగరముయొక్క అమీ రులు యీమె యొక్క ధైర్య సాహసములను జూచి సహింప లేక పోయిరి. ఒక పక్షమువారు బయలుదేరి కుట్రలు చేసి రెండు సారులు మొగలులను ఆహ్వానించిరి. మురాదు చని

పోయియుండెను. అతనికి బదులు ఆ సమయమున గొప్పవారు యొక్క ప్రసిద్ధికెక్కిన దర్యాఖాన్ బిన్ ఫాజిల్ అనువాడు సుబే దారుడుగ నుండెను. అతడు ఒక గొప్ప సైన్యముతో బయలుదేరి మొదట గోదావరీ తీరమున గోల్కొండ బీజాపూరు అహ్మదునగరముయొక్క సమష్టి సైన్యమును ఓడించిన తరువాత మాటిగా అహ్మదు నగరమునకు వచ్చెను. అంతఃకలహముచేత చాంద్బీబీ చంపబడెను. అహ్మదునగర పట్టణముపై మొగలుల పతాకము ఎగురసాగెను. బహాదురుషా గ్వాలియరు కోటలో చెరపెట్టబడెను.

11. ఇంక నొకేసారిగ దక్కను ప్రాంతము మొగలుల స్వాధీనము కాగలదని స్పష్టమగుచుండెను. కాని దక్కను యొక్క అదృష్టమువలన ఒక గొప్ప పరాక్రమశాలి మొగలులను ముప్పది ఏండ్లు తన బలముచేతనే అణఁగఁ గొట్టునటువంటివాఁడు చిక్కెను. అతఁడు కేవలము ఒక బానిసుడు. ఆతని పేరు మాలిక్ అంబరుడు. అహ్మదు నగర దిగ్విజయ సమయమున తన సామర్థ్యముచేత యితఁడు క్రమక్రమముగాఁ నభివృద్ధిగాంచుచు దౌలతాబాదు సుబేదారుఁడాయెను. అహ్మదునగరు పోయిన తరువాత, అమీరులు తమ కలహములకు ఒడంబడికలకు పశ్చాత్తాపము నొంది మొదటి బుర్హాను నిజాంషా యొక్క మనుమడైన ముర్తజాను "రెండవ ముర్తజా

నిజాంషా" అను బిరుదుతో నిజాంషాహీ వంశము యొక్క పురాతన రాజధానియగు జనీరులో సింహాసన మెక్కించిరి. క్రమక్రమముగా మలిక్ అంబరుఁడు తన నిర్వాహణ శక్తి చేతను, సామర్థ్యముచేతను క్రమక్రమముగా రాజ్యమునకు ప్రధాన మంత్రి ఆయెను. మున్ముజాను జనీరునుండి తన రాజధానియగు దౌలతాబాదునకు సమీపమునసుండు ఖడ్కి (దీనినే యిప్పుడు ఔరంగాబాదు అందురు.) అను గ్రామమునకుఁ గొనిపోయెను. ఇప్పటి నుండి తన మరణమువరకు నిజాంషాహీ రాజ్యమునకే గాక దక్కను ప్రాంతమునకుకూడ అతఁడు స్వతంత్రాధికారి ఆయెను. ఇతఁడు బీజాపూరు గోల్కొండ వారితో యీ ప్రకారము చెప్పెను. "మొగలులు నేఁడు నా వద్దకు వచ్చెదరు, రేపు మీ వద్దకు రాగలరు; గాన మీరు నాకు ధనము యిచ్చి సహాయము చేయుఁడు." ఈ రీతిగా తన దండయాత్రలకు యీ రెండు రాజ్యముల నుండి ధనము వసూలు చేయుచు వచ్చెను. పిమ్మట మలిక్ అంబరు మహారాష్ట్రులు సామర్థ్యముఁ గలవారని ఎరిగి, తన సైన్యమును వీరితో నింపివేసెను. ఇందువలన వారిలోఁ నొక నూతన తేజస్సు కలిగినది. మహారాష్ట్రులు సైన్య శిక్షణ పొందిరి, అప్పుడు అక్బరు చక్రవర్తికి తరువాత అతని కొడుకు నూరుద్దీన్ అహమ్మదు జహాంగీరు చక్రవర్తి అయెను. అతఁడు

ఒక కుమారుని దక్కను పంపెను. కాని మలిక్ అంబరుడు దక్కనుయొక్క బలమును పెంచినవాడగుటచేత, మొగలాయి సైన్యమును ఓడించెను. పదిసంవత్సరముల తరువాత మరల అహ్మదు నగరమును పట్టుకొని షాజహాను వచ్చువరకు మొగలుల రాష్ట్రములను పాడుచేయుచుండెను. తుదకు తాను మొగలులతో సంధి చేసికొనెను. అయితే షాజహాను యేదో ఒక మాట మీద తన తండ్రి మీద కోపగించి, ద్వేషముతో అతని మీద తిరుగబడెను. ఇదే అంబరుకు మంచి తరుణము మరల చిక్కెను. మహమూదు కుతుబ్ షా నుండియు ఇబ్రాహిం ఆదిల్ షా నుండియు కప్పము వసూలుచేసి, అహ్మదు నగరము కోలుపోయిన ప్రదేశములనంతయు పట్టుకొనెను. మొట్టుకు అతడు ఎనుబది,ఏండ్ల వయస్సున చనిపోయినప్పుడు తన యజమానుడు ముర్తజా నిజాంషా తరఫున అహ్మదు నగరుకు చేరిన రమారమి అన్ని పురాతన ప్రదేశములను తన స్వాధీనమునందు ఉంచుకొనియుండెను.

12. యుద్ధరంగములో నిలచి యుద్ధము చేయుటలోనే గాక రాజ్యాంగ విషయములను నిర్వహించుటలో కూడ మలిక్ అంబరుకీర్తి వహించెను. అతని శత్రువులుకూడ అతనిని శ్లాఘించ వలసి వచ్చెను. తన రాజ్యములోని భూముల నన్నిటిని అతడు కొలిపించి సరిహద్దులు ఏర్పరచెను. ఏర్పాటులు ఈ క్రీ. శ.

వెనుకటి శతాబ్ద మధ్యము వఱకు, అనగా ఆంగ్లేయులు వచ్చిన తరువాత వఱకు సరియని అంగీకరింపఁబడినవి. గ్రామములను గుత్త యిచ్చుట చాలించి ఆతఁడు వ్యవసాయదారులను తమ పొలములకు యజమానులుగ జేసి, మొత్తము ఆదాయములో మూడవవంతు సర్కారు ఆదాయపు శాఖకు చెల్లించవలసిన దని శాసించెను. ఇతని కాలమందంతయు రాజ్యములో సంపూర్ణ శాంతము ఉండెను. రాజ్యమంతయు అనేక సర్కారులుగ లేక జిల్లాలుగను, ప్రతిజిల్లా అనేక తాలూకాలు లేక పేటలుగను భాగించఁబడి యుండెను. గ్రామములో భూములకు సంబంధించిన సాధారణ వాదాలు గ్రామ పంచాయతీలలోనే తీర్పుచేయఁబడుచుండెను. ప్రజలకు న్యాయస్థానములకు పోవలసిన అవసరము లేకుండెను. ఇతని మరణానంతరము ఏర్పాటులన్నియు తలక్రిందులాయెను. జహంగీరు చక్రవర్తి మరణించుటకు పూర్వమునుండియు అహ్మదునగరు రాజ్యములో బొత్తిగా త్రాణలేదనియు. ఒక దెబ్బతో నశించి పోవునని స్పష్టమగు చుండెను.

13. బిజాపూరు కథ ఆలీ ఆదిల్‌షావఱకు వింటివి గదా! అలీ తరువాత అతని అన్న కుమారుఁడు ఇబ్రాహీం సింహాసన మెక్కెను. ఇబ్రాహీంయొక్క బాల్యమునందియె అతని పిన్నతల్లి చాంద్‌బీబీ, మఱియు నితర అమీరులును రాజ

కీయ పనులను చూచుకొనుచుండిరి. అయితే ఇబ్రహిం తనకు యుక్త వయస్సు రాగానే రాజ్యపరిపాలన విషయములను తానే చూచుకొన సాగెను. ఇతని కాలములో బీజాపూరు రాజ్యము, మలబారు సముద్రతీరము, మైసూరునకు దక్షిణము వరకు వ్యాపించియుండెను. ఇంచు మించుగా దక్షిణ ప్రదేశములలోనుండు రాజులు మహారాజులు యితనికి సామంత రాజులైరి. కాని బీజాపూరు అంతఃకలహములచేత బలహీన మగు చుండెను. అక్బరు మహాచక్రవర్తి యొక్క రాయబారి బీజాపూరునకు వచ్చినప్పుడు ఆతనికి ఇబ్రాహిం కప్పము కట్టవలసి వచ్చెను. ఈ రీతిగానే జహాంగీరు బా. కుమారుడు షాజహానును దక్కను మీదికి దండుతో పంపినపుడు ఇబ్రాహిం ఆదిల్‌షా చక్రవర్తి ఆజ్ఞను శిరసావహించవలసి వచ్చెను. అచ్చట మలిక్ అంబరుకు ఇబ్రాహిం భయపడుచుండెను. ఒకతూరి మలిక్ అంబరు కప్పము వసూలుచేయు ఉద్దేశముతో ఆదిల్‌షాహి రాజ్యములో బలాత్కారముగ ప్రవేశించి ముఖ్యముగ బీజాపూరును కొల్లగొట్టి పాడుచేసెను. ఇన్ని ఆపదలు సంభవించినప్పటికిని ఇబ్రాహిం ఆదిల్‌షా విశిష్టములైన శాస్త్ర విద్యలచే తన మనస్సును రంజింపజేసికొనుచుండెను. స్వయముగ తాను సంగీత పారంగతుడు. సుస్పష్టమైన అక్షరములను వ్రాయగలవాడు. చిత్రకళయందు నిపుణుడు. యిప్పటికిని

యితని సమాధి బీజాపూరులోని దివ్యభవనములలో నొకటిగఁ గణింపఁబడుచున్నది. మొగలాయి చక్రవర్తి తరపునుండి బీజాపూరునకు వచ్చిన రాయబారి యీ నగరమును పొగడుచు వ్రాసియుండెను. మలిక్ అంబరు చనిపోయిన రెండు సంవత్సరముల తరువాత యిబ్రాహిం ఆదిల్‌షా చనిపోయెను. ఆసంవత్సరమే చక్రవర్తి నూరుద్దీను జహాంగీరు లాహూరులో కాలధర్మమునొందెను.

14. ఇక గోల్కొండ రాజుల విషయమె బాకీయున్నది. ఇబ్రాహిం కూలికి తరువాత మహ్మదు కులీ గోల్కొండ సింహాసన మెక్కెను. ఇతని కాలములో అహ్మదు నగరము నశించెను. తమ దేశము పరాధినమగుటవలన అచ్చటివారిలో అనేకులు సిగ్గుజెంది తమ నివాసమునకు స్థలములను వెదకుచు గోల్కొండలో శరణుజొచ్చిరి. ఇందుచేత యీ నగరముయొక్క జనసంఖ్య ప్రబలినది. ఒక దినము అచ్చటి రాజు వేటకు పోవుచుండగా మూసీనదీ తీరమున ఒక పచ్చిక బయలునుచూచి యిష్టపడి అచ్చటనే ఒక నగరమును నిర్మాణము చేయుటకు ఆజ్ఞాపించెను. తన ప్రియసతియగు భాగ్యమతి పేర ఆ నగరమునకు "భాగ్యనగరమ"ని నామమిడునట్లు ఆజ్ఞనిచ్చెను. పదునెనిమిది ఏండ్ల తరువాత యీ నగరమునకే హైదరాబాదు అని పేరుమార్చి పెట్టఁబడెను. ఇదియే మన రాజధాని.

ఇచ్చట నేడు నీవు చూచు పురాతన గొప్పగొప్ప కట్టడము లలోఁ ననేక భవనములు యీ మహ్మాదు కులీ కట్టించినవి. ఉదాహరణము, చార్‌కమాన్, పురాణపూల్, జామె మస్జిద్, దారుష్షఫా.

యితని కాలములో హైదరాబాదు మంచి అభివృద్ధిని బొందెను. స్నానగదులు, మఠములు, పాఠశాలలు, మసీదులు, మందిరములు, వంటశాలలు, నూర్లకొలది పెరిగి యుండెను అని ప్రతీతి గలదు. మహ్మాదు కులీ అక్బరు చక్రవర్తియొక్క అధికారమును అంగీకరించెను. అతని తరువాత అతని కొడుకు మహ్మాదు కుతుబ్ షా సింహాసన మెక్కెను. ఇతఁడు మక్కా మస్జిదునకుపునాది వేసెను. మహ్మాదు కుతుబ్ షా కాలములో షాజహానుయొక్క రాయబారులు హైదరాబాదునకు వచ్చినపుడు వారికి మిక్కిలి వైభవముతో స్వాగత మొసగఁబడెను. వారి ద్వారా డిల్లీకి కప్పము పంపఁబడెను.



దక్కను
షాజహాను, ఔరంగజేబు నాటికాలము

(క్రీ. శ. 1628 — క్రీ. శ. 1707)

1. మలిక్ అంబరు మరణానంతరము నిజాంషాహీ సింహాసనముమీద కెంపన ముర్తుజా నిజాంషాకు అధికార ముండెను; కాని దౌలతాబాదు కోట తప్పగాక్కీ నిజాం షాహీ పరదేశములన్నియు మొగలుల స్వాధీనములో నుండెను. ఏదో ఒక విధముగ మలిక్ అంబరు కొడుకు ఫతేఖాను నుండి తన్ను తాను స్వతంత్రించుకొనవలయునని ముర్తుజా యొక్క మొట్టమొదటి కోరిక. అయితే ఫతేఖాను తన సామర్థ్యముచేత బాదుషాను కదలనియ్యక పోవుటయేగాక, దౌలతాబాదు కోటనుండి బయటికి పోనియ్యలేదు.

తన తండ్రివలె ఫతేఖానునకు కూడ న్యాయముగ యోగ్యతయు స్వదేశ స్వాతంత్ర్యాపేక్షయు యుండిన యెడల

యిప్పటికన్నను చాలా పనిచేసి యుండెడివాడు కాని తన తండ్రి చనిపోయిన తరువాత హిందూస్థానమునకు చక్రవర్తిగా నుండిన షాజహానుకు విరోధముగ ఒక కుట్ర పన్నెను. తన యజమానుని చంపి షాజహాను సూచనమైన యజమానుని కొడుకు హుసేనుకు పట్టాభిషేకము చేయించెను బహుమానముతో ఫత్తేఖాను చేసిన యీదుష్ట కార్యము దక్కనులో నంతయు యితని మీద కోపము పుట్టించెను. దక్కను [illegible] [illegible] లవారు నిజాంషాహీ ప్రభుత్వము కాలమంతయు [illegible] అర్థమును సమర్పించుటకు సిద్ధమైరి. అప్పుడు షాజహాను మహాబత్ ఖానును దౌలతాబాదు కోటను స్వాధీనపరచుకొనుటకు పంపెను. మొగలుల శిక్షణ నొందిన సైన్యము దౌలతాబాదును ముట్టడించగానే దక్కనీలు వారిని యెదిరింపలేక పోయిరి. ఫత్తేఖాను కోటను మొగలులకు ఇచ్చివేసి కలసి వచ్చెను. ఈ కాలము ఏర్పాటులను సాగించుటకు తగిన తుపాకులు లేవు. ఫిరంగిలేవు, తూటాలు, గుళ్ళు బందూకు మాత్రము ఉండినవి. అయినను దౌలతాబాదు దిగ్విజయ సమాచారము అచ్చటి నుండి వెయ్యిమైళ్ళ దూరమున లోనుండు ఆగ్రాకు అందుటకు ఒకవారము లోపుగానే అందినది. హుసేనును గ్వాలియరుకు గొనిపోయి చెఱబెట్టవలసినదనియు, అతని రాజ్యమును తనయుపట్టుకొనునట్లును షాజహాను ఆజ్ఞాపించెను.

2. అయితే చాంద్ సుల్తానా, మలిక్ అంబర్ వంటి వారు యేరాజ్యము కొఱకు తమ ప్రాణములను అర్పించిరో అట్టి రాజ్యము అంత సులభముగ నశించఁజాలదు. ఇప్పుడు పురాతన నిజాంషాహి రాజ్యములోనే భాగమైనను స్వాతంత్ర్యముగ నుండుట దుర్లభము. అయితే అహ్మదు నగరముయొక్క ఒక అధికారి షాజీభోన్స్లే దౌలతాబాదు పట్టఁబడిన తరువాతనే నిజాంషాహి వంశస్థుఁడైన ముర్తుజాను షాగఢ్ అను స్థలములో సింహాసన మెక్కించెను. వెంటనే అతి త్వరలో ఇతఁడు మోసగించి జనీరుకోటను కూడ పట్టుకొని ముర్తుజాను అచ్చటికి కొనిపోయి కూర్చుండఁబెట్టెను. ప్రభుత్వమునకు పేష్వాగా (అనగా ప్రధాన మంత్రిగా) తన్నుతానే జేసికొనెను. ఒకరి వెనుక నొకరు కోటలను పట్టుకొనుచుండిరి. తుదకు తన యజమానుని పేరట బాలఘాటువఱకు వ్యాపించియుండు ప్రదేశములనంతయు పట్టుకొని స్వతంత్రించి రాజ్యము నేలసాగెను. నిజముగ యీషాజీ ఖడ్కీకి (ఔరంగాబాదుకు) సమీపమున నుండువాఁడు. ఇతని తండ్రి మాలోజీకి నిజాంషాహి ప్రభుత్వము తరఫుననుండి "రాజా" అను బిరుదును, ఒక కోటకు అధికారమును దొరకినవి. మాలోజీకి సంతానము లేక యుండెనట. ఒక ముసల్మాను సాధువు షాహ్‌షరీఫు వద్దకు అనుగ్రహము పొందుటకు మాలోజీ వెళ్ళెనట. అతని యొద్దను

కొడుకులు పుట్టిరట. వారిలో నొకనికి సాధువు పేరట షెరీపుజీ అనియు, మఱి యొకనికి షాజీ యనియు నామంబు లిడిరట. ఈ షాజీ కుమారుఁడే మహారాష్ట్రుల నాయకుఁడైన శివాజీ. పెట్టుకు షాజీ చాల కాలమువఱకు తన దేశముయొక్కయు తన యజమానుని యొక్కయు స్వాతంత్ర్యమును స్థిరముగ నిలుపలేక పోయెను. జన్నీరు ప్రభుత్వము మొగలులకు రాగానే, అహమ్మదు నగర వంశస్థులలో కడపటి రాజైన ముర్తుజాను ఔరంగజేబుయొక్క ప్రతినిధియైన ఖాన్ జమాను ఖానుకు అతఁడు ఒప్పగించెను. తాను మహమ్మదు ఆదిల్‌షాయొక్క దర్బారులో ఉద్యోగమును సంపాదించుకొనెను. ఇది క్రీ. శ. 1635 లో జరిగెను.

౩. బీజాపూరు చేరినతోడనే షాజీ యీ రాజ్యమునకు మనఃపూర్వకముగ సేవ చేసెను. మొగలుల ఒత్తిడివలన డక్కను రాజ్యములలో మునుపటి శక్తి లేకుండెను. అయితే ఇతఁడు మహమ్మదు ఆదిల్ షాకొఱకు ఇంచు మించుగా దక్షిణ హిందూస్థానమంతయు, మైసూరు, కంజీవరము, జయించెను. కాని నిజాంషాహి రాజ్య దిగ్విజయ మనంతరము, బీజాపూరు గోల్కొండ స్థితి కేవలము సామంత రాజుల స్థితికి దిగిపోయెను. ఏల ననగా, షాజహాను యీ రాజులవద్దకు తన రాయబారిని

పాలించుచుండెనో యు, తరువాత యీ రాజ్యములలో ప్రవేశించగానే ఆదిల్‌షా కుతుబ్‌షా రాజులు వీరికి స్వాగత మొసంగుటకు వచ్చుచుండిరనియు నిజాములు కప్పములు చెల్లించుచుండిరనియు మన మెరుగుదుము. మొగలాయిలు దక్కనులో విశేష భాగములు పట్టుకొనిన కారణముచేత, దానిని నాలుగు భాగములు (సుభాలు) చేయవలసి వచ్చెను. (1) ప్రత్యేకముగ డక్కను, దానికి రాజధాని ఔరంగాబాదు (2) తెలంగాణా దానికి రాజధాని నాందేడు (3) ఖాందేష్, దానికి రాజధాని అసిర్‌గడ్ (4) బరార్, దానికి రాజధాని ఎలిచ్‌పూరు. ఎలిచ్‌పూరు.

సాధారణముగ డక్కనుకు సుబేదారుడుగ మొనడైన నొక రాజ కుమారుడు (షాహాజాదా) యుండెను. ఉదాహరణము షాజా, ఔరంగజేబు, లేకపోవడమైన ఒక గొప్ప సేనా నాయకుడు సుబేదారులుగ నుండి యుండిరి. కొన్ని వేళలలో సమయా సందర్భములనుబట్టి అవసరముపడిన యెడల బాదుషా స్వయముగ డక్కనుకు వచ్చుచుండెను. ఔరంగజేబు మహారాష్ట్రులను డక్కను రాజులను జయించుటకు డక్కనుకు వచ్చి ఇంచు మించుగా యిరువది అయిదు ఏండ్లు ఖడ్కీని తన రాజధానిగ జేసికొనెను. దానిపేరును మార్చి ఔరంగాబాదు అని పేరు పెట్టెను. మొగలాయి రాజ్యములో జనుల అభి

మానము అభివృద్ధి నొందించెను దా॥ దక్కనుకు వచ్చిన షాహి సేనలకు సంబంధించిన ఆఫీసరుల పేరులను నీవు చదివిన యెడల, మొగలులు, పఠానులు, రాజపుత్రులు, తుర్కమానులు, దక్కనీలు, ఉండిరని నీకు తెలియగలదు. ఈ మొగలాయి బాదుషా తన ప్రజాసంబంధ సమానముగ చూచుచుండెనని దీనివలన నీకు తెలియగలదు.

4. దక్కనులో సంఘర్షణ జరుగుచుండగా మొగలులకు గొప్ప కష్టము సంభవించి వచ్చెను. ఆ కాలములో ఒక నూతన పరాక్రమశాలి మహారాష్ట్రమున జన్మించెను. తన ధైర్య సాహసములచేతను, తన బుద్ధి కౌశల్యముచేతను అనేక ఆదిల్‌షాహి కోటలను పట్టుకొనెను. తన కుమారుని పనులను నిలుపమని షాజీతో ఆదిల్‌షా చెప్పినను, షాజీ యేమియు చేయలేక పోయెను. శాహుషా యితనిని చెఱలో నుంచెను. తన దేశమును స్వతంత్రముగా స్థాపించి, కాని మొట్టమొదట పట్టుబడెను. ఈ కోటలను పట్టుకొనుటకు ప్రయత్నించెను. శివాజీ నలుదిక్కుల నుండి గొప్పవారిని కొల్లగొట్టి, అచ్చటి జనులవద్ద నుండి రూపాయలను (చౌతు) వసూలు చేసికొని తన బలమును పెంచుకొనెను. ఔరంగజేబు శివాజీ యని మిక్కిలి ఒక పెద్ద దండును పంపెను, కాని అది నిష్ప్రయోజన మాయెను.

౫. యిప్పుడు శివాజీకి బీజాపూరు ప్రభుత్వమునుండి భయములేక యుండెను. అందుచేత అతఁడు మొగలాయిల ప్రదేశముల తట్టు తిరిగి, పూర్తిగా కొల్లగొట్టి, సూరతు రేవు మీఁదికి దండయాత్రచేసి, ఔరంగజేబు సుబేదారుని పూనా నుండి వెడలగొట్టి పోవునట్లు చేసెను. తన ప్రసిద్ధుడైన సేనాధిపతి మీర్జా రాజా జయసింగును ఔరంగజేబు శివాజీ మీఁదికి పంపెను. తుదకు శివాజీ బాదుషాకు లొంగవలసి వచ్చెను. అయితే శివాజీ ఊరక యుండలేదు. మొగలుల ప్రదేశముల పైఁబడి దండయాత్రలు చేయుచుండెను. క్రీ. శ. 1674 లో మహావైభవముతో రాయఘడములో తన పట్టాభిషేకమును చేసికొని "మహారాజ శివాజీ" అను బిరుదమును వహించెను.

6. బీజాపూరులో ఆలి ఆదిల్‌షాకు తరువాత యితని కుమారుఁడు సికిందరు ఆదిల్‌షా సింహాసన మెక్కెను. ఇతని పరిపాలన ప్రారంభదశలో ఆదిల్‌షాహి రాజ్యము ప్రాబల్యమును పొందుచుండెను. సంపద సమృద్ధిగా నుండెను. కల్బుర్గోట చీటి బట్టలు, డక్కను ఉక్కు సామానులు, ఇనుప వస్తువులు, దివ్యమైన సన్నని బట్టలు, రత్నకంబళ్ళు, జముగానాములు, టమాళ్ళు; చీరలు, వివిధములైన కాగితములు, వీని కన్నిటికిని బీజాపూరు ప్రసిద్ధిగాంచినది. కాని జనులలో సోమరితనము, బుద్ధి మాంద్యము, మరియు ననేక దుష్ట లక్షణములు

బయలుదేరినవి. ఈ కారణముచేత రాజ్యము [illegible] గంటెను. సమయము దొరకగానే మొట్టమొదట మహా రాష్ట్రులు తమ దండయాత్రలతో రాజ్యమును ఊపిరి యాడకుండఁ జేసిరి. పిమ్మట మిగిలియుండిన దానిని ఆలంగీరు తుద ముట్టించెను. ప్రారంభములో బిజాపూరులు మహారాష్ట్రులు ఉభయులు కలిసి మొగలాయి సైన్యములనెదిరించిరి. మీర్జా రాజా జయసింగు బిజాపూరునుండి ఔరంగాబాదునకు మరలి పోవలసి వచ్చెను. ఔరంగజేబు దృష్టిలో శివాజీ, బీజాపూరు రెండు కంటకములుగా నుండెను. శివాజీతో [illegible] ఆదిల్‌షా అట్లు వర్తించెనను నెపముతో [illegible] మీదికి దండెత్తి క్రీ. శ. 1686 లో ఆ రాజ్యమును శాశ్వతముగ నశింపఁజేసెను.

7. పురాతన దక్కనీ రాజ్యములలో గోల్కొండ ఒకటి మాత్రమే బాకీ ఉండిపోయినది. దాని రాజధాని హైదరాబాదు. షాజహాను చక్రవర్తి [illegible] కుతుబ్‌షా రాజులు [illegible] ఆనాఁ [illegible] నానాటికి [illegible] మీర్ [illegible] వెళ్ళిపోయెను. [illegible]

ద[illegible] కేచేసి, [illegible] అబ్దుల్లా
కి[illegible] [illegible] [illegible] [illegible] అన్ని
[illegible] ఒప్పగించవలెనని వ్రాసెను. [illegible] కప్పము
[illegible]
మహమ్మదు సాల్తానుకు [illegible] [illegible] [illegible]
యొక్క [illegible] [illegible]
అబ్దుల్లాఖాన్ తనకావాలి అని [illegible] (
పేరు తానాషా) గోల్కొండ [illegible] ఒక
పొరపాటు పడెను. [illegible] శివాజీ శత్రు
వులైన వారితో తాను [illegible] [illegible]
కాగానే అతనితో [illegible]
పొరపాటు ఎదసగా, [illegible] బీజాపూరు మీద దండ
యాత్ర చేయగా, [illegible] సైన్యమును [illegible]
పంపి యుండవలసినది. [illegible] మీదికి
దండెత్తి వచ్చి, [illegible] ఒప్పగించు
నట్లు నిర్బంధించెను. అయితే [illegible]
లేదు. శివాజీ యొక్క [illegible]
స్నేహము చేయుచున్నదని [illegible]
తాను స్వయముగా వెళ్ళి గోల్కొండను ముట్టడించెను.
ఈ ముట్టడింపు [illegible] [illegible] సేనాధిపతి

ఖాజా అబిద్ ఖలీచ్ ఖాను ఉండెను. ఇతని మనుమఁడు మొదటి హాజ్రితు అసఫ్‌జా. అతని సంతతివారే నేటివఱకు హైదరాబాదు సింహాసనము నలంకరించుచున్నారు. ఆలంగీరు యొక్క సైన్యము బలముఁ గలిగి యున్నను గోల్కొండ వారు తమ ప్రాణములకు తెగించి తీవ్రముగ యుద్ధము చేసిరి. అబ్దుల్ రాజాకులారీవంటి పరాక్రమశాలులు తమ శౌర్యము జూపి అద్భుతమైన కార్యములను చేయుచుండగా పగవారుకూడ మెచ్చుకొనక తప్పదాయె కాని క్రీ శ. 1687 లో ముట్టడి అయిన అనేక నెలల తరువాత తుదకు గోల్కొండను చక్రవర్తి ఔరంగజీబు ఆలంగీరు తన స్వాధీన పఱచుకొనెను. ఈ రీతిగా హిందూదేశము నంతయు ఒకే చక్రవర్తి పాలించసాగెను.

8. బీజాపూరు గోల్కొండ విజయమునకు కొన్ని ఏండ్లకు ముందు శివాజీ కాలధర్మముఁ నొందెను. ఇతని తావులో యితని కుమారుఁడు శంభాజీ మహారాష్ట్రిల రాజాయెను. తన తండ్రివలెనే అతఁడు కూడ సమర్థుఁడు. దూర ప్రాంత్యములనుండు మొగలుల ప్రదేశముల కొల్లఁగొట్టి అచ్చటి ప్రజలవద్ద నుండి "చౌతును" వసూలుచేయుచుండెను. తుదకు అతఁడు చక్రివర్తి అధికారులచే పట్టుబడి చంపఁబడెను. ఇతని కొడుకు పాహూను చక్రవర్తి అతి

ప్రేమతో తనవద్దనే ఉంచుకొనుచుండెను. ఇతనిని తన దర్బారులో పోషించుచుండెను.

9 నలువది తొమ్మిది ఏండ్లు రాజ్యమునేలి క్రీ. శ. 1707 లో ఔరంగజేబు చక్రవర్తి దివికేగెను. దౌలతాబాదు నకు సమీపమున ఖుల్దాబాదు అను చోట అనేక దైవభక్తిగల వారికిని, మతాచార్యులకును సమీపమున భూగతము చేయఁబడెను. అతఁడు మరణశాసన పూర్వకముగ యీ ప్రకారము కోరియుండెను. "నా సమాధి కేవలము సామాన్యముగ నుండవలెను. ఏ విధమైన గోపుర శిఖరముగాని, గోరీగాని, కట్టకూడదు." అలాగే నేటికిని యీ చక్రవర్తి సమాధి కేవలము మట్టిలోనే కట్టబడి యున్నది.

— ——— ———

అధ్యాయము 10.

డక్కను పరిస్థితులు

ఆజంషా చక్రవర్తి ప్రకటన మొదలు

మొదటి హైద్రాబాదు ఆసఫ్ జాయొక్క నిరంకుశ ప్రభుత్వమువరకు

(క్రీ. శ. 1707 మొదలు 1723 వరకు.)

---

1. ఔరంగజీబు చనిపోయినపుడు అతని జ్యేష్ఠ కుమారుఁడు బహాదరుషా కాబూలులోఁ నుండెను. రెండవ కుమారుఁడు ఆజంషా డక్కనులోనే తన తండ్రివద్ద నుండెను. అందుచే ఆజంషా వెంటనే అహ్మదునగరము వచ్చి తాను చక్రవర్తియని ప్రకటించెను. ఇతర అమీరు లందరిలో గాజియుద్దీనుఖాను ఫిరోజు జంగును, అతని కొడుకు నవాబు చీన్ కలీచీఖానును తనతోకూడ పిలుచుకొని నూటిగా ఆగ్రా తట్టు వెడలెను. ఆజం ఆగ్రా చేరుటకు ముందే బహాదరుషా వచ్చి చేరెను. తన తమ్మునికి యీ రీతిగా చెప్పి పంపెను:— "నీవు కోరినచో డక్కనుకు సుబేదారుఁడుగఁ నుండుము. నేను

అగ్రజుఁడగుటవలన రాజ్య సింహాసనమునకును కిరీటమునకును నాకు హక్కుఁగలదు." ఆజం వినలేదు. అన్నతో యుద్ధము చేసెను; కాని యుద్ధములో తాను, తన కుమారుఁడు మడసిరి. బహదూరుషా సింహాసనమెక్కిన తరువాత యితనితో తన అందరి కంటె చిన్న తమ్ముఁడు షాజాదా కాంబక్షు తిరుగుబాటు చేసెను. అతఁడు హైదరాబాదును తన రాజధానిగ చేసికొని, అచ్చట మరియు బీజాపూరులో తన పేరట మసీదులలో దైవ ప్రార్థనలు చేయించెను. బహదూరుషా తన తమ్మునికి ఎంతో సమాధానము చెప్పి చూచెను గాని, కాంబక్షు సైన్యబల గర్వమువలన మైమరచి యుండెను; దక్కనుతో తృప్తిఁ నొందక, అన్నతో యుద్ధముచేసి, ఆజం వలెనే తానును నశించెను.

2. మొదటి బహాదరుషా అయిదు ఏండ్లు మాత్రమే రాజ్య మేలెను. ఇతఁడు మరణించిన తరువాత మెప్పటి వలెనే మరల యితని కుమారులలో అంతః కలహములు బయలు దేరినవి. ఈ కారణము చేతనే మొదటి నుండికూడ రాజ్యము యొక్క పునాదులు చాల సడలిపోయినవి. బహాదరు యొక్క కడపటి కొడుకు మొట్టమొదట ప్రభుత్వపు ఖజానాను తన స్వాధీనము చేసికొనెను. పిమ్మట తానే రాజని ప్రకటించెను. అయితే యితని మిగిలిన ముగ్గురు సోద

రులు ఒకటి అయి యితనిని ఒడించి, తుద ముట్టించిరి. ఈ ముగ్గురు తమలో తాము కలహించ సాగిరి. తుదకు వీరిలోఁ నొకఁడు జహాందారుషా సింహాసన మెక్కెను. అయితే నవాబు చీన్‌కలీచ్‌ఖానుకూడ యితర అమీరులవలెనే జహాందారునకు ప్రతికూలముగనుండి ఫరీక్‌సీరును ఢిల్లీ చక్రవర్తిగ చేసెను. ఫరీక్‌సీరు నవాబు చీన్‌కలిచ్ ఖానును "నవాబు నిజాం ఉల్‌ముల్క్" అను బిరుదుతో దక్కనుకు సుబేదారుఁడుగ నియమించెను. అట్లే వారు ఔరంగాబాదునకు వెళ్ళి సుభేదారు పదవిని స్వీకరించిరి.

3. అక్బరు, షాజహాను, ఔరంగజేబు ఆలంగీరు పాటుపడి అభివృద్ధికి తెచ్చిన హిందూదేశము యిప్పుడు ఐకమత్యము లేక అంతఃకలహములతో బాధపడుచుండెను. దేశములో ప్రతి మూలలోను శాంతము లేకపోయెను. తన తమ్ముఁడు ఆజమును ఓడించిన తరువాత బహదూరుషా ఉత్తరమునకు వెళ్ళునపుడు షాహుజీని విడుదలచేసి ఆతనిని మహారాష్ట్ర రాజుగ నియమించెను. అయితే సంభాజీ తమ్ముఁడు రాజారాముని భార్య తారాబాయి తన కుమారుఁడు చనిపోవుటయు, తన సవతి కుమారుఁడు రాజు అగుటయు చూచి ఓర్చి ఉండగలదా? షాహుకు పోటిగా తన తనయుని రాజుగాఁ జేసి

కొల్హాపూరులో పట్టాభిషేకము చేయించెను. మహారాష్ట్రుల అంతఃకలహములలో షాహూ జయించెను. ఈ కలహముల ఫలితమే మన షాహూ వంశస్థులు బలహీనులయిరి. మహారాష్ట్రుల పీష్వా (ప్రధానమంత్రి) పునా నివాసి. అతఁడు మహారాష్ట్రులలో గొప్పవాఁడును, బలవంతుఁడాయెను. సుబేదారువద్దనుండి బలవంతముగా చౌత్ (ఆదాయములో నాలుగవ భాగము) వసూలు చేయసాఁగెను.

4. నవాబు నిజాముల్ ముల్క్ దక్కనుకు వెళ్లుట వలన యీ కష్టములు తీరియుండును. కాని కుతుబ్ ఉల్ ముల్కును, అమీరులు మాత్రను అవి ముండ్లవలె పొడుచు చుండెను. అందుచే వీరు యిరువురు ఏదో ఒక చిన్న సుభాకు అధికారము చిక్కిన చాలునని తలచుచుండిరి. మొట్టమొదట నిజాముల్ ముల్కము రాదాబాదునకు సుబేదారుఁడుగ నియమించబడెను. అమీరులుమాత్ర దక్కనకు సుబేదారుఁ డాయెను. హిందూ దేశములో చక్రవర్తి ఫరూక్ సీరు అతి దుర్బలుఁడాయెను. తత్ఫలముగ అతని సుబేదారుఁడు అతని అధీనములో లేక యుండెను. అతఁడు దక్కను నాయబు సుబేదారునకు యీ ప్రకారము వ్రాసెను. "నీవు అమీరులుమాత్రకు ప్రతికూలముగ వర్తించ వలసినది." అమీరులుమాత్ర బలాత్కా

రముగ దక్కను సుభాను తన స్వాధీనము చేసికొనగానే షాహుజీకి రహస్యముగా యీ ప్రకారము రాయబారము పంపెను, "నీవు మా సుబేదారునిచౌత్ కట్టునట్లు అజ్ఞాపించుము." అమీరులుమాత్ర మహారాష్ట్రులకు జడియు చుండెను. అందువలన తన సామర్థ్యముచేత షాహూజీకి చౌతునిచ్చుటకు వాగ్దానము చేసి, దక్కను సుభానంతయు యితనికి అప్పగించి తన శత్రువులను, చక్రవర్తిని తుద ముట్టించు ఉద్దేశముతో ఢిల్లీ దిక్కునకు వెళ్ళెను. ఢిల్లీ చేరి ప్రతి ముఖ్యమైన చోట మహారాష్ట్రుల నియమించి తాను స్వయముగ మాలాకోటలో ఉండుకొని ఫరుక్‌సిరును తీసివేసి షాజాదా "రఫీ ఉదర్జాతును" సింహాసనమీద కూర్చుండబెట్టెను. ఇట్లు చేయుట చరిత్రలోనిదే మొదటి తడవ. ఇప్పుడు యితని మంత్రులు నిజాం ముల్ ముల్కుయొక్క బలమును నిర్మూలము చేయుటకు యత్నించిరి. గతించిన అమీరుల బాహ్యలు, నూర్లకొలది జనులు యీ మంత్రులకు కానివారు ఢిల్లీ వదలిపెట్టి నిజాముల్ ముల్కుతో కూడ మాళ్వాకు వెళ్ళిపోయిరి. అసహాయుడైన బాదుషా యీ మంత్రుల చేతులలో కేవలము కీలుబొమ్మ వలె ఉండెను. రాజ్యాంగ విషయములలో నితనికి సంబంధమే లేకుండెను. ఇతని మరణానంతరము యితని మంత్రులు యితని అన్న రఫీయుద్దౌలను "షాజహానుసాని" అను బిరుదముతో

సింహాసనము నెక్కించిరి. రఫియుద్ రజాతు కూడ వీరు చెప్పినట్లు నడుచుకొనుచుండెను. కొంత కాలము వ్యర్థముగ యితడు కూడ సింహాసన మలంకరించగా, కాలధర్మము నొందెను. ఇప్పుడు అమీరులుమాత్రి, కుతుబుల్ ముల్క్ జహాం దరుషా యొక్క పెద్ద కొడుకు మహాజాదా రోషను అక్తరును చెఱనుండి విడిపించి "మహమ్మదుషా" బిరుదుతో సింహాసన మెక్కించిరి. ఇతని పేర వారు హిందూరాజ్యము నేల సాగిరి.

5. బహాదుశా రాజ్యములో నంత ఒక అమీరు మాత్రమే యీ కుట్రలలోఁ గాని చెడ్డ పనులలో గాని చేరక ప్రత్యేకముగ యుండెను. వారే నవాబు నిజాముల్ముల్కు గారు. అమీరులుమాత్రితోను చేరలేదు. ఏలననగా, సయ్యదు సోదరులు యితనిని సంశయించిచుండిరి. మహమ్మదుషా చక్రవర్తి యొక్క నాయనమ్మ, అనగా షాఆలం బహాదరుషా యొక్క భార్య, మంచి బుద్ధిమంతురాలు, చక్రవర్తి అధి కారములన్నియు మట్టిలోఁ గలిసినవని ఎరిగి, దీర్ఘాలోచన జేసి నిజాముల్ముల్కుతో యీ ప్రకారము చెప్పెను. "ఇది మంచి తరుణము. రాజ్యములో ఒక ముక్కనైనను నిలుప దలచినచో నీవు దక్కనుకు వెళ్ళి పొమ్ము. "నవాబు నిజాముల్ముల్కు దీనిని విని నూటికి గా బర్హానుపూరు దిక్కునకు

వెళ్ళెను. పుర్నానది యొద్దున అమీరులుమార్యొక్క అన్న కొడుకు అలం అలీఖానును ఓడించెను. దీనినివిని అమీరులుబ్రమా మరేమియు చేయలేక, మహామ్మదుషాను విలుచుకొని సూటిగా దక్కను దిక్కునకు వెళ్ళెను. తుదకు ఢిల్లీనుండి కొంచెము దూరము వెళ్ళినాడో లేదో తాను అమీరుల కుట్రలో తగులు కొని చంపఁబడెను. నవాబు నిజాముల్ముల్క యిది విని రాజ్య మునకు నిజమైన శత్రువు నశించెను అని చెప్పెను. తత్క్షణమే తన బాదుషా యొక్క నిష్కాపట్యమును ప్రకటించి ఆయుధ ములను క్రింద పడవైచెను. కుతుబుమ్ముల్క పట్టుఁబడి చంప బడిన తరువాత బాదుషా నవాబు నిజాముల్ముల్కను రాజ్య మునకు ప్రధాన మంత్రిగ నియమించి ఢిల్లీకి తిరిగి పిలిపించెను.

6. ఢిల్లీచేరి నవాబు నిజాముల్ముల్క మరియొక విష యమును గ్రహించెను. అదేమనగా అంతఃకలహములవలన, పోరాటమువలన, కుట్రలవలన రాజ్యముయొక్క పునాది బొత్తిగా సడలిపోయెను. రాజ్యములో సంరక్షింపఁ బడదగిన భాగము దక్కను అనియు, అట్టి కార్యమును ఒనర్పఁదగిన వాఁడు తానే అనియు నవాబు నిజాముల్ముల్క నిశ్చయించు కొనెను. మొట్టుకు తాను ఒకనాఁడు వేటకు వెళ్ళునెపముతో మాల్వాకట్టు వెళ్లెను. అచ్చటినుండి మహారాష్ట్రుల తిరుగు బాటును గుర్తించుకొరకు అహ్మదాబాదు తట్టు వెళ్ళుచు.

దక్కనుకు నాయబు సుబేదారుఁడు ముబారజ్ ఖానుయొక్క తిరుగుబాటును గుఱించి విని అతని వెంటఁబడి బిరారులో షకర్ ఖేడ్ అనుచోట చక్కగా ఓడించెను. మహమ్మదుషా ఇదంతయు వినగానే తన సంతోషమును వెలిబుచ్చుచు నిజాముల్ముల్కు ఒక ఫర్మాను పంపెను. మఱియు "ఆసఫ్జా" అను బిరుదును ప్రసాదించి గౌరవించెను. మఱియు యీ రీతిగా హెచ్చరించెను. "తిరుగబడువారికి దండన శిరచ్ఛేదము. నా ప్రియమైన ప్రజల క్షేమముకొరకు రాజ్యములో శాంతము నెలకొల్పుటకు యత్నించుము." ఢిల్లీనుండి యీ ఆజ్ఞగాని లేక యితర ఆజ్ఞగాని వచ్చిన యెడల నిజాముల్ముల్కునకు ఏమి భయము? ఏలననగా డక్కను షకర్ ఖెడులో జయమును పొందెను. అయినను ఆతఁడు యీ రాజ సన్మానమును మిక్కిలి గౌరవముతో శిరసావహించెను. క్రీ. శ. 1724 లో హైదరాబాదునకు వెళ్లి తాను యిదివరకే సంపాదించిన ప్రభుత్వమును స్వాయముగ వహించుకొనెను.

తన ప్రభుత్వములో తనకు బాదుషా పంపిన ఫర్మానులో నుదహరింపఁబడిన నీతులను అన్నిటిని జ్ఞప్తియందుంచుకొని తన సామర్థ్యమును, తెలివి తేటలను కృతజ్ఞతను రజువు చేసెను.

ఇప్పుడు మనము డక్కను చరిత్రయొక్క రెండవ భాగము కొనకు వచ్చితిమి. బహామ్మనీల స్వతంత్రముతో మొదలిడిన కాలము యిప్పుడు ఆసఫ్‌జాహి ప్రభుత్వ స్థాపనతో ముగియుచున్నది.

అధ్యాయము 11.

మొదటి ఆసఫ్ జాగారు

(క్రీ. శ. 1724 — 1748)

---

1. ఢిల్లీ ప్రభుత్వము బలహీన స్థితిలోఁ నున్నదని తెలిసికొనగానే, ఆసఫ్‌జా నిజాముల్ముల్కు బహాదరుగారు డక్కనును శత్రువుల బారినుండి తప్పించవలసినదని తలచెను. అప్పటి కాలములో హిందూదేశములోని సుభాలనన్నిటిలో పెద్దదియు చాల ముఖ్యమైనది డక్కను. తపతీ నదికి దక్షిణమున విశేషభాగము డక్కనులో చేరి యుండెను. అది నిజాముల్ముల్కు రాజ్యములో చేరినిది.

కర్ణాటక ప్రదేశమునకు నిజాముల్ముల్కుగారి నాయబు (నవాబు) సుబేదారుఁడుగఁ నుండెను, ఆతని నివాసస్థానము ఆర్కాటు. మరియు తూర్పు సముద్రతీర ప్రాంత్యముల కొందరు రాజులుకూడ నిజాముల్ముల్కు గారికి కప్పము కట్టుచుండిరి.

2. ఆసఫ్‌జాగారు దక్కనును తన స్వాధీనము చేసి కొన్న తరువాతనే, అచ్చటి ఏర్పాటులను సవరించ సాగెను. ఉత్తర హిందూస్థానమునుండి తనతో కూడ వచ్చిన హిందూ మునల్మానుల ఉద్యోగస్థుల సహాయముచేత రాజ్యాంగ సైనిక ఏర్పాటులనుజేసి వారికి ప్రతి ఫలముగ జాగీరులు మన్నబులు యిప్పించెను. సుభానంతయు తన స్వదేశముగ భావించి వాడుక ప్రకారము మూడు భాగములుగ జేసెను. అవి యేవనగా సర్ఫఖాస్, దీవానీ, జాగీరులు, అందులో సర్ఫఖాస్ తనయొక్కయు తన వంశస్థుల యొక్కయు ఖర్చుల కొరకు ప్రత్యేకముగ నుంచుకొనెను. ఇతఁడు చేసిన మంచి ఏర్పాటుల ఫలితముగా దేశమున శాంతి నెలకొల్పఁబడి, యితని దర్బారు హిందూస్థానములో నంతయు ఖ్యాతిఁగాంచెను.

3. మహారాష్ట్రిలలో అంతఃకలహములు జగడములు యుద్ధములు జరుగుచుండిన కారణముచేత శివాజీకి తరువాత వచ్చినవారి బలము దినదినము తగ్గిపోవుచుండెనని నీవు యిది వరలో చదివి యున్నావు. వారి మంత్రి "పీష్వా" అను బిరుదుతో తన బలమును వృద్ధిచేసికొనుచుండెను. మొదటి పీష్వా బాలాజీ విశ్వనాధుని అధికారము తుదకు రాజుయొక్క అధికారమునకు మించియుండెను. బాలాజీ కాలములో పీష్వా ఉద్యోగము వంశ పారంపర్యముగ వచ్చునట్లు చేయఁబడెను

ఇతని తరువాతనుండి రమారమి నూరు సంవత్సరములవరకు మహారాష్ట్రుల నిజమైన ప్రభుత్వ నిర్వాహణము రాజు ఆధీనములోఁగాక వంశ పరంపరగావచ్చు పీష్వా అధీనములోఁ నుండెను, బాలాజీకి తరువాత అతని కుమారుఁడు బాజీరావు పీష్వా అయెను. తన తండ్రి అధికారముకంటె కూడ తన అధికారమును ఎక్కువగ బలపరచుకొనెను. ఇతఁడు మహారాష్ట్రముయొక్క హద్దులను మించి మాల్వామీదను, ఢిల్లి చక్రవర్తియొక్క యితర భాగములమీదను దండయాత్ర ప్రారంభించెను. తుదకు ఢిల్లి చక్రవర్తి పీష్వాను దక్కనుకు సర్ దేశపాండ్యాగా విధిలేక నియమించవలసి వచ్చెను. పీష్వా విశేష ధనమును నజరానాగా సమర్పించెను. ఇప్పుడు పీష్వా తన సర్ దేశపాండ్య హక్కుతో దక్కనులో సర్దేశ్ ముఖి (ఆదాయములో పదింట నొక భాగము) వసూలు చేయుటకు అధికారమును సంపాదించుకొనెను. ఆసఫ్ జా దక్కనుకు తిరిగి రాగానే అతనివద్దనుండి పీష్వా సర్దెశ్ ముఖిని చౌతును వసూలుచేయ యత్నించగా, ఆసఫ్ జా చెల్లించుటకు సమ్మతించలేదు.

4. ఆసఫ్ జా దక్కనుకు వచ్చిన కొన్ని ఏండ్ల తరువాత కర్నాటక నవాబు దోస్తు అలీఖాను చనిపోఁగా, యితని వంశ

స్థులు "నవాబు" బిరుదును వంశ పారంపర్యముగ వహించుటకు యత్నించిరి. ఇతని అల్లుడు హుసేన్ దోస్తుఖాను. ఇతని నామాంతరము చందా సాహెబు. తన పరాక్రమమువలన యితఁడు తిరుచినాపల్లివరకు వ్యాపించిన ప్రదేశమును జయించెను. కర్నాటకము తన అధికారము నుండి జారిపోవుట, కర్నాటక నవాబుయొక్క బలము మితిమీరిపోవుట, అసఫ్‌జా గారికి సమ్మతముండదనుమాట స్పష్టము. అచ్చట మహారాష్ట్రులు మైసూరు రాజుతోఁగలిసి కర్నాటకముమీద దాడి వెడలిరి. తుదకు చందా సాహెబు తిరుచినాపల్లిని వదలి పెట్టవలసి వచ్చుటయే గాక, మహారాష్ట్రుల చేత పట్టుబడి సతారాకు కొనిపోఁబడెను. ఇవన్నియు జరిగిన ఒక సంవత్సరము తరువాత చందా సాహేబు యొక్క చుట్టము కర్నాటక నవాబు సఫ్దర్ అలీఖాను కాలము చేసెను. అప్పుడు కర్నాటకములో తగుమైన ఏర్పాటుచేయుటకు అసఫ్‌జా స్వయముగ ఆర్కాటుకు వెళ్ళెను. అప్పుడు దక్షిణ హిందూస్థానములో అల్లరి బయలుదేరి ఆర్కాటులో పదునెనిమిది నవాబులు ఒకరి తరువాత ఒకరు ఆసఫ్‌జా గారి సందర్శనార్థమువచ్చి ప్రతి ఒక్కరు తానే ఆర్కాటు నవాబు అని మనవి చేసికొనసాగిరి. కర్నాటకమునకు ఒక నవాబు ఉండవచ్చునుగాని పదునెనిమిది మంది ఎట్లు ఉండగలరని చెప్పి, ఎవఁడైనను

తన్ను తానే కర్నాటక నవాబని చెప్పుకొను చున్నాడో అట్టి వానిని వెడలగొట్టుమని ఆజ్ఞాపించి, తుదకు మీర్ అన్వారుద్దీనుఖానును కర్నాటక నవాబుగ నియమించి అసఫ జాగారు తన రాజధానికి తిరిగి వచ్చిరి.

5. అసఫ్‌జాగారు అర్కాటులో నుండగా మొట్ట మొదటిసారి ఆంగ్లేయ రాయబారి వచ్చెను. బహ్మనీల కాలములో పోర్చు గీసులువచ్చి హిందూస్థానములో పడమటి సముద్రతీరమున కొన్ని చోటులను తమ స్వాధీనము చేసుకొని అందులో తమ ప్రభుత్వమును స్థాపించుకొని యుండిరని నీవు ఇదివరకే చదివి యున్నావు. ఈ పోర్చు గీసులు తమ ప్రజల ననేక విధములుగ పీడింప సాగిరి. బలత్కారముగ తమ మత ములను పోర్చుగీసులు ప్రచారము చేయుచున్నారని హిందూ స్థానీయులు గ్రహించి వారిని ద్వేషింప సాగిరి. కాబట్టి హిందూస్థానములో పోర్చు గీసులు తమ రాజ్యమును వృద్ధి నొందించ లేకపోయిరి. వీరి తరువాత డచ్చివారు వచ్చి అనేక చోటులనుండి పోర్చు గీసులను పారదోలి వారినద్దనుండి లంకాద్వీపమును పుచ్చుకొనిరి. డచ్చివారినిచూచి క్రీ. శ. 1600 లో (అప్పుడు ఢిల్లీలో అక్బరు చక్రవర్తి. గోల్కొండ లో మహమ్మదు కులీ కుతుబ్‌షా రాజ్యము నేలుచుండిరి) ఇంగ్లాండులోని ఎలిజబెత్ రాణి కాలములో కొందరు ఆంగ్లే

యులు హిందూదేశములో వాణిజ్యము చేయుటకు ఒక సంఘమును స్థాపించిరి. ఆ సంఘమునకే "ఈస్టు ఇండియా కంపెనీ," అని పేరు. సూరతులో తమ ప్రథమవర్తక కార్ఖానాను కట్టిరి. ఆ కాలములో సూరతు హిందూస్థానములో పడమటి సముద్ర తీరములోని అన్ని రేవులలో గొప్ప రేవుగా నుండెను. కొన్ని వండ్ల తరువాతనే మహమ్మదు కుతుబ్‌షా యొక్క సుబేదారుని ఆజ్ఞను బడసి చెన్నపట్టణమున కొంత భూమిని కొని, అచ్చట ఒక వర్తక కార్ఖానాను కట్టిరి. కొంత కాలమైన తరువాత దాని నలుప్రక్కల మహాసునగరము ఏర్పడినది. తరువాత కొన్నివండ్లకు పోర్చుగీసులు బొంబాయి ద్వీపమును తమ రాజపుత్రికి స్త్రీ ధనముగ ఆంగ్లేయులకు ఇచ్చి వేసిరి. ఇచ్చట ఔరంగజేబు ఆలంగీరు తన ప్రభుత్వముయొక్క అంత్యదశలో ఆంగ్లేయ వర్తకులు బంగాళ సుభాలో కాళీ ఘట్టమునకు సమీపమున ఒక కార్ఖానా కట్టిరి. ఈ రీతిగా కలకత్తాకు పునాది వేయఁబడెను.

6. ఆంగ్లేయుల తరువాతనే ఫ్రెంచివారుకూడ హిందూస్థానములో వాణిజ్యార్థము ఒక సంఘమును స్థాపించిరి. వారు పుదుచ్చేరిలోను, బంగాళములోని చంద్రనగరములోను వర్తక కార్ఖానాలు కట్టిరి. ఆసఫ్‌జా మురణించుటకు ఆటు ఏండ్లకుముందు ఫ్రెంచి కార్ఖానాలకు గవర్నరుగ డూప్లే అను

వాడు నియమించబడెను. అతడు బుద్ధిమంతుడు, తెలివి తేటలుగలవాడు అతడు రావడము తోడనే మొగలుల ప్రభుత్వమునకు అంత్యకాలము సమీపించుచున్నదనియు ఫ్రెంచివారు తమ ప్రభుత్వమును హిందూస్థానములో స్థాపించుటకు అది మంచి తరుణము అని గ్రహించెను. ఈ సమయముననే ఐరోపాఖండములో ఆంగ్లేయులకును ఫ్రెంచివారికిని యుద్ధము జరుగుచుండెను. ఆంగ్లేయుల బలమును నిర్మూలము చేయుటకు డూప్లేకు మంచి సమయము చిక్కినది. నవాబు ఆసఫ్ జా ఆర్కాటుకు వచ్చినప్పుడు తాను మద్రాసు ఆంగ్లేయ రాయబారులకు దర్శనమిచ్చి గౌరవించినపుడు. వారు సమర్పించిన కానుకలను తాను అంగీకరించుటయేగాక అందులో మిక్కిలి మేలైన వస్తువులను తన చక్రవర్తియగు మహామ్మదుషా సముఖమునకు ఢిల్లీకి పంపెను. ఆనాటినుండి మద్రాసు ఆంగ్లేయులకును నవాబు ఆసఫ్ జాకును స్నేహభావము ఏర్పడినది. అయితే డూప్లే మఱియొక ఉపాయము పన్నెను. అనేక హిందూస్థానీ సిపాయిలకు ఐరోపీయనుల దస్తులను తొడగించి ఫ్రెంచి పద్ధతి ప్రకారము సైన్య శిక్షణ యిప్పించెను. ఇట్లు హిందూస్థానీయులకు యుద్ధ విధానములో ఒక నూతన అధ్యాయము ప్రారంభమాయెను. హిందూస్థానీయులకు ఐరోపా యుద్ధ పద్ధతులనేర్పి మంచి ఏర్పాటులో నుంచిన మొదల,

వారికంటె మేలైన సిపాయీలు చిక్కుట దుర్లభము. వీరి సహాయముచేత ఫ్రెంచివారు అనేక దిగ్విజయములను పొందిరి; మఱియు ఆర్కాటు నవాబుయొక్కయు ఆంగ్లేయుల యొక్కయు సమిష్టిసైన్యమును అనేక సారులు ఓడించి, మద్రాసును పట్టుకొనిరి.

దక్షిణమున నిట్లు జరుగుచుండగా, ఉత్తరమున అఫ్గనిస్థానమునుండి అహమ్మదుషా అబ్దాలీవాలీ ఢిల్లీ యొక్క దుర్దశను విని హిందూస్థానముమీదికి దండెత్తి వచ్చెను. ఆసఫ్‌జాగారు దీనిని జూచి హిందూస్థాన ప్రభుత్వమునకు నాశము కలుగునట్లున్నదని తలచి తన వృద్ధాప్యమునుకూడ లక్ష్యపెట్టక తత్క్షణము తాను ఔరంగాబాదునుండి ఉత్తర దిక్కునకు పోయెను; కాని బర్హానుపూరు చేరేటప్పటికి యితని ఆరోగ్యము చెడిపోయెను. తుదకు అచ్చటనే కాలధర్మము నొందెను. మొదటి ఆసఫ్‌జాకు తన జీవితములో తన అంత్యకాలమువరకు తనదేశము మీదను తన చక్రవర్తి మీదను ప్రేమ యుండెను. అతఁడు తన ధర్మమును నెరవేర్చుటకు ఎన్నడును వెనుదీయలేదు. ఇతని విశ్వాసమునకు ఫలముగా చక్రివర్తి ప్రత్యేకముగా నితనికి పచ్చరంగుగల పనుగ అంబారిని బహుమానముగ నిచ్చెను. వీటినుండి నీతడు పసుపురంగును

ప్రేమించుచుండెను. అందువలన నాటినుండి యిప్పటివరకు పసుపు రంగే యీరాజ్య ప్రత్యేకరంగుగా వాడబడుచున్నది. ఈతని శవము బర్హానుపూరునుండి ఔరంగాబాదునకు కొని పోఁబడి, ఔరంగజేబు చక్రవర్తి గోరీకి సమీపమున భూగతము చేయఁబడెను.



మొదటి ఆసఫ్జా అగు నవాబు మీర్ ఖమరుద్దీన్ ఖాన్
ఫతెహాజంగ్, నిజాముల్ముల్కు.

అ ధ్యా య ము 12.

నవాబు నాసర్జంగు న. ముజఫరుజంగు

క్రీ. శ. 1748-1751 క్రీ. శ. 1751

న. సలాబతుజంగు

క్రీ. శ. 1751--1761

1. మొదటి అసఫ్‌జాగారికి అనేక తనయులుండిరి. జ్యేష్ఠునిపేరు అమీరులుమ్రా గాజీయుద్దీనుఖాను. ఇతడు ఢిల్లిలో అహమ్మదుషా బాదుషాకు ప్రధాన మంత్రిగా యుండెను. అందుచేత అతని తమ్ముఁడు నవాబు నాసరుజంగు తనతండ్రి మరణానంతరము సింహాసన మెక్కెను. ఈ సింహాసనమునకు మరియొక హక్కుదారుఁడు కూడ బయలుదేరెను, అతఁడు యితని మేనల్లుఁడు నవాబు ముజఫరుజంగు. తన తాతగారు మొదటి ఆసఫ్‌జా తనకు యీ హక్కును అతని మరణశాసనమునందు యిచ్చి యుండెనని ప్రకటించెను. ఆంగ్లేయులకును ఫ్రెంచివారికిని మధ్య యుద్ధము జరుగుచుండెను, (ఫ్రెంచివారు ముజఫరు జంగుతోను చందా సాహెబుతోను

చేరుకొనిరి. ఆంగ్లేయులు నవాబు నాజరుజంగుతోను నవాబు అన్వారుద్దినుతోను కలిసికొనిరి హిందూస్థానములోని రాజ్యముల విషయములలో ఆంగ్లేయులు ఫ్రెంచివారు సంబంధము కల్పించుకొనుట యిది మొదటిసారి. ఈ కారణముచేత ఒకతట్టు ఫ్రెంచివారు చేరిన మరియొక పక్షమున ఆంగ్లేయులు చేరుచూ వచ్చిరి.

2. నవాబు అన్వారుదీనుఖాను, ఫ్రెంచివారు, ముజఫరు జంగు చందా సాహేబు వీరి మధ్య జరుగుచుండిన యుద్ధములో అన్వారుద్దీనుఖాను చంపబడెను. ముజఫరుజంగు తాను జయించితినని చెప్పుకొనుచు ఆర్కాటుకువచ్చి దక్కనుకు తాను నిజాం అని ప్రకటించుకొని, చందా సాహేబును కర్నాటకమునకు నవాబుగ జేసెను. తదనంతరము ఉభయులు పుదుచ్చేరికి వెళ్ళి. అచ్చట కొన్ని వారములు డూప్లెయొక్క అతిథులుగనుండి ఉల్లాసముగ కాలము గడపిరి. ఇచ్చట ఆంగ్లేయులు తత్క్షణము అన్వారుద్దీనుఖాను యొక్క కొడుకు నవాబు మహమ్మదు అలీఖానుయొక్క కొడుకు నవాబు మహమ్మదు అలీఖాను వాలాజాను కర్నాటకమునకు నవాబుగ నియమించిరి. నావాబు నాసరుజంగు బహాదరు గొప్పసైన్యముతో దక్కను సుభానుండి ముజఫరుజంగుమీదికి దాడివెడలెను. అప్పుడు డూప్లే కార్యము మించిపోవు చున్నదని గ్రహించి, నాసరు

జంగువద్దకు తన రాయబారినిపంపి పైకి సంధి కోరుచున్నట్లు నటించి, రహస్యముగ వేలాగ్రైనా నాసరు జంగును హత్యం జేయుటకు సిద్ధపడునట్లు చెప్పిపంపెను. ఈ సందర్భములోనే ఫ్రెంచి సేనాధిపతియైన "బుస్సీ" బలత్కారముగ తన సైన్య ముతో జింజీవంటి గొప్పకోటను పట్టుకొనెనని నవాబు నాసరు జంగు విని తాను అచెక్కునకు వెళ్ళెను. ఫ్రూప్లె అతి కౌశ లముతో మూడు ఎత్తుగడలను పన్నుచుండెను. ఒకతట్టు రాయ బారులద్వారా నాసరుజంగు బహాదరుతో రాయబారము చేయుచుండెను. మరియొక తట్టు యీ రాయబారుల మూలక ముగానే నాసరుజంగునకు విరోధముగా ఒక అమీరుల పక్ష మును సిద్ధపరచుచుండెను. మూడవతట్టు జింజీలోని ఫ్రెంచి సిపాయీలను దక్కనీ సైన్యము మీదపడి యుద్ధము చేయుమని ఆజ్ఞాపించుచుండెను. మొట్టుకు సైన్యములలో అల్లరి కాంగానే నాసరుజంగుచూచి యుద్ధములో పూరాసైన్యములో నొక భాగము బొత్తిగా పాల్గొనకుండుటనుజూచి ఆశ్చర్యపడి. నలు దిక్కుల చూచుటకు తన ఏనుంగుమీద ఆసనమునుండి కొంచెము ఎత్తుగా లేవగానే యితనిమీద అమీరుల పక్ష ములో చేరిన యొకద్రోహి బాణము వేసి చంపెను.

నాసరుజంగు చంపబడిన తరువాతనే ఫ్రెంచివారు తక్షణము నవాబు ముజఫరుజంగును దక్కను సుబేదారునిగా

ప్రకటించిరి. అచ్చటినుండి ముజఫరుజంగు పుదుచ్చేరికి వెళ్ళెను. అచ్చట డూప్లెచేతను చందాసాహెబుచేతను మిక్కిలి గౌరవముతో సన్మానింపబడి సుస్వాగత మివ్వబడెను. ఫ్రెంచివారి అధికారము ప్రబలినది. తన నివాసస్థానమైన ఔరంగాబాదుకు బదులు పుదుచ్చేరిలోనే ముజఫరుజంగు తన సింహాసనముమీద కూర్చుండెను. తత్క్షణము ఇతఁడు డూప్లేను కృష్ణానదికి దక్షిణమునసుండు తన ప్రదేశములకు నవాబుగచేసి యిట్లు ఆజ్ఞాపించెను. "నాతో ఏపని కావలసియుండినను, డూప్లెద్వారా ఆ పని జరుగవలసినది." ఈరీతిగా కొందరు కర్నాటక నవాబులుగ నియమింపఁబడిరి డూప్లే అధికారముక్రింద వారు పని చేయవలసినదని ఆజ్ఞ నొసఁగఁబడెను. మరియు ముజఫరుజంగుయొక్క సంరక్షణకొరకు ఫ్రెంచి సైన్యముతో బుస్సీ హైదరాబాదు తట్టు పంపఁబడెను. ఇంతకు ముజఫరుజంగు నొసట చాల దినములవరకు డక్కనుకు నిజాముగ నుండునట్లు వ్రాసియుండలేదు. అతఁడు పుదుచ్చేరినుండి తిరిగివచ్చుచుండగా మార్గములో ఏదో ఒక విషయమును గురించి కడప నవాబుతో యుద్ధము చేయవలసివచ్చి మంచి యుద్ధ సమయమున అతనిచే చంపఁబడెను.

4. ముజఫరు జంగుయొక్క చిన్నవయస్సుగల కుమారునికి బదులు నవాబు అసఫ్‌జాయొక్క మూడవ కుమారుఁ

డైన నవాబు సలాబతు జంగును బుస్సీ దక్కను నిజాము అని ప్రకటించెను. సలాబతుజంగు తన కీర్తిశేషుఁడైన మేనల్లుఁడు ముజఫరుజంగు ఫ్రెంచివారిపట్ల చేసిన వాటిని అమలులో నుంచెను. ఇతఁడు సింహాసనమెక్కిన తరువాత ఢిల్లీ చక్రవర్తి అహమ్మదుషాకూడ, ముజఫరుజంగు కాలములో అమలులో నున్న ఏర్పాటులకు సమ్మతించెను.

ఇప్పుడు దక్కనుకును కర్నాటకమునకును మధ్య దిన దినము విరోధము వృద్ధియగుచుండెను. కర్నాటకములో నవాబు మహమ్మదు అలీఖాను వాలాజా దిట్టఁదనము గల వాఁడు. ఆంగ్లేయుల పక్షమువాఁడు, ఇచ్చట దక్కనులో ఫ్రెంచివారు సామాన్యమైన వారుకారు. మైసూరులోను వీరి బలము ఎక్కువ. ముజఫరుజంగుయొక్క అన్న, అనగా మొదటి ఆసఫ్‌జాయొక్క పెద్దకొడుకు, నవాబు గాసియుద్దీను ఖాను యిదివరకు ఢిల్లీలో ప్రధానమంత్రిగా నుండెను. ఢిల్లీలో నిక నేమి పని లేదని ఎరిగి దక్కను దిక్కునకు వెళ్ళెను. మహా రాష్ట్రులను తన ప్రక్క చేర్చుకొని దక్కనుమీఁదికి యుద్ధమునకు వెళ్ళెను. కాని సలాబతుజంగుయొక్క ఫ్రెంచి సేనాధిపతి బుస్సీ తన తెలివి తేటలచేతను చాతుర్యముచేతను మహారా ష్ట్రుల రాజ్యము మీదికి దండెత్తి వారిని వేరుచేసెను. ఇట్లు

నవాబు గాజియుద్దీనుఖాను ఒంటరిగా నిలిచిపోయెను. తుదకు కొన్ని రోజులకు తరువాత అతఁడు ఔరంగాబాదులో చనిపోయెను.

5. కాని ఫ్రెంచివారి పలుకుబడి నానాటికి తగ్గిపోవుచుండెను. ఆగ్లేయ ఆఫీసరు క్లైవు మహమ్మదు అలీఖాను వాలాజా కొరకు ఆర్కాటును జయించెను చందాసాహేబును, అతనికి ఆలోచన చెప్పు ఫ్రెంచివారును అపజయముమీద అపజయమును పొందుచుండిరి. అదియునుగాక ఫ్రాన్సు దేశములో డూప్లేకు విరోధముగ ఒక పక్షమువారు బయలుదేరి అతని విజయమునుజూచి సహించలేక అతనికి క్షీణదశ యెప్పుడు వచ్చునాయని యోచించుచుండిరి. సలాబతుజంగు దర్బారులో కూడ బుస్సీకి ఎక్కువ పలుకుబడియుండెను. కొన్ని రోజులకొరకు బుస్సీ తనజాగీరు మచలీరేవు పట్టణమునకు వెళ్ళియుండెను. అట్టితరుణములో ఫ్రెంచి సైన్యమువారికి జీతములు ముట్టనందున అరాజకము వ్యాపించెను బుస్సీ తిరిగివచ్చి “మా ఫ్రెంచి సేనలకు జీతము లిప్పించుటకొరకు మీరాజ్యములో శాశ్వతముగ ఒక భాగమును ఎంతవరకు మీరు నాకు అప్పగించరో అంతవరకు ఎట్టి ఏర్పాటునైనను నేను చేయఁజాలను” అని సలాబతుజంగుతో చెప్పెను అలాగే మచలీరేవు పట్టణమునకు ఉత్తరమునను దక్షిణమున నుండు అన్ని సర్కా

రులను (దీనినే ఉత్తర సర్కారు అందురు) సలాబతుజంగు బుస్సీకి సైన్యజీత ఖర్చులకొరకు అప్పగించెను, ఐరోపా జాతివారికి నూర్లకొలది మైళ్ళవిస్తీర్ణము గల భూములను ఒప్పగించుట యిదియే మొదటి తడవ. అట్లు కాకున్న ఆంగ్లేయులు ఫ్రెంచివారు ఉభయులు తమకుగల వ్యాపార కార్ఖానాలతోనే తృప్తిచెందియుండెడివారు,

6. ఐరోపాలో ఆంగ్లేయులకును ఫ్రెంచివారికిని మధ్య జరుగుచుండిన యుద్ధము ముగిసెను. అందువలన న్యాయప్రకారము హిందూస్థానములోకూడ ఉభయులమధ్య యుద్ధము ఆగినది. ఈ సంధివలన సలాబతుజంగుకు ఒక విధమైన లాభము కలిగెను. ఇచ్చట యుద్ధము నిలచినదని తెలియగానే తాను మైసూరికి వెళ్ళి ఆ రాజువద్దనుండి బాకీ పన్ను వసూలు చేసికొని ఔరంగాబాదుకు తిరిగివచ్చెను. అయితే దక్షిణ హిందూస్థానములో నానాటికి సలాబదుజంగుయొక్క పలుకుబడి తగ్గుచుండెను. ఈ కాలములోనే మైసూరులో నొకడు హైదరు అలీఖాను తనశక్తి సామర్థ్యముచేత నానాటికి ప్రబలుచుండెను. మైసూరు రాజును తనమాట వినునట్లు చేసెను. ఆంగ్లేయులకును ఫ్రెంచివారికిని మరల యుద్ధము సాగ నారంభించెను. క్రీ. శ. 1757 ప్లాసీ అనుచోట బంగళా సుబేదారుడైన

సిరాజద్దౌలానుకూడ క్లైవు పూర్తిగా ఓడించి వేసెను; ఫ్రెంచి వారి నూతన నగరమైన చంద్రనగరము పట్టుకొనెను. అప్పుడు లాలీ బుస్సీని తనను మచిలీబందరులో కలియనటును, తరువాత యిరువురును ఒకటియై మద్రాసుమీదికి దండెత్తి పోవచ్చునని యు, ఆంగ్లేయులను, వెళ్ళగొట్టవచ్చునని వ్రాసియుండెను. ఆంగ్లేయులు ఫ్రెంచివారిని పలుమారు ఓడించిరి. సలాబతు జంగుకూడ వారి సహాయార్థము వెళ్ళియుండెను, కాని ఫల మేమియు లేక పోయెను. మచిలీరేవు ఆంగ్లేయుల స్వాధీన మాయెను.

ఇంతలో మహారాష్ట్రుల బలము హెచ్చుచూ వచ్చెను. అహమ్మదు నగరపు కోటను వారు పట్టుకొనిరి. తదనంతరము ఉదయగిరి యుద్ధములో డక్కనీ సైన్యములను పూర్తిగా ఓడించి బర్హానుపూరు, ఔరంగాబాదు సుభా (ఔరంగా బాదు నగరము తప్ప). బీదరు, బీజాపూరు, వీనికి పడమట నున్న సమస్త భాగములను తమ స్వాధీనము చేసికొని, మిగిలిన డక్కను భాగములనుండి చౌతువసూలు చేసికొనుటకు అధికార మునుకూడ సంపాదించిరి.

8. ఒక తట్టు యుద్ధములో ఆంగ్లేయులు ఫ్రెంచి వారిని ఓడించు చుండిరి; మరియొకతట్టు సలాబతుజంగుతో స్నేహమును

కుదుర్చుకొని, అతనితోకలిసి ఉభయులు ఒకటి అగుటకు సిద్ధపడుచుండిరి. తుదకు సలాబతుజంగు ఫ్రెంచివారిని వదలి ఆంగ్లేయులతో చేరెను. ఈ సంధి ప్రకారము మచిలీపట్టణము, నిజాంపట్టణము, సర్కారులను ఆంగ్లేయులకు పూర్తిగా యిచ్చివేయునట్లును, యింతకుముందు ఫ్రేంచివారు వీరివద్దనుండి సంపాదించిన హక్కులనన్నిటిని ఆంగ్లేయులపరముచేయునట్లును, కృష్ణానదికి ఉత్తరమున ఇకముందు ఎప్పటికిని యే ఉద్యోగములోగాని ఫ్రెంచివారిని నియమించనని సలాబతుజంగుమాట యిచ్చునట్లును ఏర్పాటులు జరిగెను. దర్బారులోనొక పక్షము వారు సలాబతుజంగునకు ప్రతికూలురైరి. అతనిసోదరుడు మీరు నిజాం అలీఖాను బహాదరుగారికి అనుకూలురైరి. కాలానుగుణ్యముగ సలాబతుజంగువారిని తన ప్రధాన మంత్రిగ జేసెను. కొంతకాలము గడచిన తరువాత అమీరుల సహాయముచే సలాబతుజంగును రాజ్యభ్రష్టునిగాజేసి అలీఖాను సింహాసన మెక్కెను.

అధ్యాయము 13.

నవాబు మీరు నిజాం అలీఖాను

ఆసఫ్ జానాని

(క్రీ. శ. 1761—1803)

1. నవాబు ఆసఫ్జానాని సింహాసన మెక్కక పూర్వ మే తన సోదరుడైన నవాబు సలాబతుజంగు కాలములో తాను ప్రధాన మంత్రిగ యుండిన కారణముచేత మంచి ప్రభుత్వా అనుభవము కలిగియుండెను. ఇతఁడు సింహాసనము నలంకరించ గానే అంగ్లేయులు పుదుచ్చేరిని పట్టుకొన్నదానివలన ఫ్రెంచి వారి పలుకుబడి డక్కనులో ఇంచుమించుగా అంతరించినది. రెండు మూడుఏండ్ల తరువాత క్రీ. శ. 1764లో బక్సరు యుద్ధానంతరము డిల్లి చక్రవర్తి షా ఆలంసానీ తరపుననుండి బంగాళము, బీహారు, ఓఢ్ర దేశము, యీ ప్రాంత్యముమీద ఇంగ్లీషు కంపెనీవారు "దివానీ" అధికారములను పొందిరి. దీనివలన హిందూస్థానములో అంగ్లెయుల అధికారము హెచ్చెను. తమ అధికారమును మరింత పదిలపరచుకొనుటకు ఆంగ్లెయులు డిల్లీ చక్రవర్తి వద్దనుండి కర్నాటకమునకు ఉత్త

రమున నుండు సర్కారులపైనకూడ (ఇదివరలో యీ సర్కారులు డక్కను క్రింద యుండినవి) తమకు "దీవానీ" అధికారమును సంపాదించుకొనిరి. ఈ ప్రకారము తన రాజ్యములో ఒక భాగమును ఆంగ్లేయులు కబళించుట నవాబు ఆసఫ్‌జాసానికి అక్రమమని తోచెను. ఆంగ్లేయులు యీసమయము యుద్ధము చేయనొల్లరైరి. ఒక సంధి రాయబారమును డక్కను దర్బారుకు పంపియుండిరి. నవాబు ఆసఫ్‌జా సానీకిని ఆంగ్లేయులకును మధ్య ఒక ఒడంబడిక ఏర్పడినది. ఉత్తర సర్కారులను సాలుకు తొమ్మిది లక్షల రూపాయల పన్ను కొరకు ఆంగ్లేయుల కిచ్చునట్లును, యెప్పుడైనను హైదరాబాదు దర్బారునకు ఆంగ్లేయసైన్య సహాయము అవసరముండిన యెడల అట్టి సహాయము వారుకూడ చేయునట్లును, తాను కూడ వారికి మనఃస్ఫూర్తిగా సహాయము చేయునట్లును, ఆ ఒడంబడికయొక్క షరతులు. ఈ ఒడంబడిక మిక్కిలి ముఖ్యమైనది. ఏలననగా నాటినుండి నేటివరకు నిజాం సర్కారునకును ఆంగ్లేయులకును మధ్య స్నేహభావము కుదిరియుండెను.

2. మైసూరు హైదరు అలీఖాను వాలాతో చేరుటవలన తనకే గొప్ప నష్టమని నవాబు ఆసఫ్‌జాకు తోచగానే తాను అవశ్యము మహమ్మదు ఆలీఖాను వాలాజాను కర్నాటక నవా

ముగ అంగీకరించెను. ఈఒడంబడికవర్పడిన తరువాత కర్నాట కములోని యీభాగము ఆంగ్లేయుల స్వాధీనమాయెను.

ఇదివరలో ఆంగ్లేయులు నిజాం సర్కారుతో తమకుపని పడినయెడల ప్రత్యేకముగ ఒక రాయబారిని దక్కనుకు పంపు చుండిరి. ఇట్లే నిజాంగారికి ఆంగ్లేయులతోపనిబడినపుడు తన రాయబారిని ఆంగ్లేయ రాజధానియగు కలకత్తాకు పంపు చుండెను. కానియిప్పటినుండిఆంగ్లేయులుతమశాశ్వత రాయబా రిని "రెసిడెంటు" అను పేరుతో దక్కనుకు రాజధానియైన హైదరాబాదులో ఉంచసాగిరి. క్రమక్రమముగా నిజాం సర్కారునకును ఆంగ్లేయులకును సంబంధించినవిషయములు రెసి డెంటు ద్వారానే తీర్మానించఁబడవలసినదని ఏర్పాటుచేయఁ బడినది.

3. మైసూరులో నవాబు హైదరుఅలీఖాను చని పోయిన తరువాత అతని కొడుకు టిప్పు సుల్తాను రాజ్యమునకు వచ్చెను. తత్క్షణమే తన రాజ్యముయొక్క సరిహద్దులను విస్తరించు ఉపాయములను పన్న సాగెను. ఏదో విధముగా హైదరుఅలీ ఖానుకుకూడ ఆంగ్లేయులకుప్రతికూలముగ అనే కచోట్ల విజయముకలిగినది. కాని టిప్పు సుల్తానుయొక్క ధైర్య సాహసములు, స్వదేశాభి మానము అసమానము. ఒక ప్రక్క

ఆంగ్లేయుల మిత్రుడైనతిరువాంకూరు రాజుమీదను మరియొక్క-తట్టుబీజాపూరు మీదను దాడి వెడలప్రారంభించగా, ఆదివరకు జరిగిన సంధి షరతు ప్రకారము, ఆంగ్లేయులు అసఫ్‌జా నుండి మహారాష్ట్రులనుండి సైన్య సహాయమును కోరిరి. అప్పుడు యీ ముగ్గురి మధ్యలో ఒక ఒడంబడిక ఏర్పడినది. యుద్ధము లో అసఫ్‌జా సేనలు జయించెను. అదివరలో హైదరుఆలీ ఖాను స్వాధినపరచుకొనిన రాయచూరు దోఆబ్, కడప, కర్నూలు, నవాబుఆసఫ్‌జా బహాదరు గారికి లభించినవి.

4. పీష్వాకును నిజాం సర్కారునకును మధ్య యెల్లప్పుడు తీవ్రమైన వైరము పెరుగుచు వచ్చుచుండెను. సమయము చిక్కినప్పుడెల్ల పీష్వా దక్కను సుభానుండి చౌతును, సర్దేశ్ముఖిని వసూలు చేయుటకు వెనుకదీయు చుండెను. కొన్ని వేళలలో మహారాష్ట్ర సర్దారులలో అంతఃకలహములు బయలుదేరి కక్షలు పడగా అందులో ఏదో ఒక పక్షముతో నవాబు ఆసఫ్‌జా చేరవలసి వచ్చెను. క్రీ. శ. 1775 లో పీష్వాపదవికి ఒక హక్కుదారుడు రఘునాథరావుకు ప్రతికూలముగ సహాయము చేసెను. ఈ తరుణములో జరిగిన సంధి షరతుల వలన ఆసఫ్‌జాగారికి దౌలతాబాదు, జాల్నా పురల్య దొరకెను. ఆకాలములో మహారాష్ట్ర పీష్వా మాధవ

రావు నారాయణరావు. ఇతని మంత్రి నానాఫర్నావీసు గొప్ప అనుభవశాలియైనమహారాష్ట్రుడు. అప్పుడే మైసూరు యుద్ధము ముగిసినది. ఇక హైదరాబాదు యుద్ధము చేయఁజాలదని తలచి, తన రాయబారిని హైదరాబాదుకు చౌతు బాకీ వసూలు చేయుమని పంపెను. కాని, సర్కారు నిజాం నిరాకరించెను; యుద్ధ సన్నద్ధుఁడాయె. తరువాత ఆంగ్లేయుల సహాయమును కోరెను. కాని సహాయము చేయఁజాలమని జవాబుయిచ్చిరి. నానాఫర్నావీసు మహారాష్ట్ర సర్దారుల నందఱిని సైన్యములు పంపమని ఆజ్ఞాపించి, సర్కారు నిజాం సైన్యము మీఁదపడి, "కర్డ్లా" యను యుద్ధములో జయము పొందెను. విశాల ప్రదేశములను తన స్వాధీనములోనికి తెచ్చుకొనెను.

5 ఇప్పుడు ఆసఫ్‌జాసాని ఆంగ్లేయుల సహాయమును నమ్మఁజాలక, ఆంగ్లేయ రెసిడెంటుకు యీ ప్రకారము చెప్పి పంపెను. "తాము నా సహాయార్థము హైదరాబాదులో నుంచిన రెండు పటాలములను నాకు యిప్పుడు అవసరము లేదు, మీరు సంతోషముతో తీసివేయుడు." ఈ కాలములో హిందూస్థానమున ఇంచుమించుగా ప్రతిదర్బారులోను ఐరోపా ఖండములోని అనేక దేశస్థులు ఉద్యోగమున కుదురుకొని

యుండిరి. ఫ్రెంచివారి రాజకీయ అధికారము, బలము తగ్గి నప్పటికిని, అనేకదర్బారులలో ఫ్రెంచిఅధికారులు, సిపాయీలు గొప్ప పలుకుబడి కలిగియుండిరి, హైదరాబాదులోకూడ యీకాలములో సర్కారు నిజాంగారు ఒకఫ్రెంచి ఉద్యోగస్థుని తన సైన్య శిక్షణ కొరకు నియమించి యుండెను, ఇతఁడు సర్వజనప్రియుడు. సాధారణముగ యితనిని "మూసారామ్" అని పిలుచుచుండిరి. మైసరమ్ సైన్యము యితని పేరటనే ప్రసిద్ధిఁ గాంచినది. ఇతని గోరీ ఇప్పటికిని సరోర్‌నగరు దగ్గర ఉన్నది. అచ్చట ప్రతి సంవత్సరము మేలా జరుగుచున్నది. ఆసఫ్‌జాసానికి మైసరమ్ సైన్యముమీాఁద అపారమైన నమ్మక ముండెను రాజ్యములో ఎక్కడనైనను తిరుగుబాటు కలిగినచో యీ సైన్యమును పంపుచుండెను.

6. వెలెస్లీ హిందూస్థానమునకు గవర్నరు జనరలుగా నియమించఁబడిన తరువాత ఒక అనుభవశాలియైన ఆంగ్లేయు డు కర్కుపాట్రికును రెసిడెంటుగా నియమించి హైదరాబాదు నకు పంపెను. అతఁడు మంచి తనముచేత పరస్పర సంబధంముల ను వృద్ధిఁనొందించుకొనుచు నవాబు ఆసఫ్ జాయొక్క మన స్సును ఆకర్షించుచుండుటచే సర్కారు నిజాంగారు అతనిని ప్రేమించ సాగెను మరియు నితనికి "నవాబు, హామ్మతుజంగు

బహాదరుఖాను బిరుదమును యిచ్చెను. నవాబు ఆసఫ్‌జాగారు ఒక ఒడంబడికలో తన చేవ్రాలను చేసెను. అందలి షరతు ప్రకారము సర్కారు నిజాంగారి దక్కను రాజ్యములో ఫ్రెంచి వారికి ఉండిన కొద్ది బలముకూడ నశించిపోయెను. ఈ ఒడంబడికలోనే ఫ్రెంచి పటాలములను ఉద్యోగమునుండి తొలగించునట్లును, ఆంగ్లేయుల పటాలముల సంఖ్యను హెచ్చించునట్లును, ఆంగ్లేయులు అన్ని విధముల నిజాంగారికి సహాయపడునట్లును హైదరాబాదు మీదికి ఎవరైన దండయాత్ర చేసినచో ఆంగ్లేయులు నిజాంగారితో చేరవలసినదనియు వివరించబడియుండెను.

7. నిజాంగారు ఆంగ్లేయుల పక్షము ఉండగలడని గవర్నరు జనరలుకు నిశ్చయముగ తెలియగానే మైసూరు మీదికి దండయాత్ర ప్రారంభమాయెను. అప్పుడు మహారాష్ట్రులను సహాయము చేయుమని గవర్నరు జనరలు కోరెను. మహారాష్ట్రులు సహాయము పంపలేదు. కాని హైదరాబాదు సైన్యము మాత్రము మీరు ఆలం ఆధిపత్యమున ఆంగ్లేయుల సహాయార్థమై మైసూరు చేరెను; టిప్పు సుల్తాను రాజధానియైన శ్రీరంగపట్టణమును జయించెను. ఆంగ్లేయులకును మైసూరునకును మధ్య జరిగిన యీయుద్ధములో టిప్పుసుల్తాను బహాదరు యుద్ధము చేయుచు మరణించెను. హిందూస్థానమున

యొక్క చరిత్రలో తన కీర్తి ఆచంద్రార్కముగ నిలచి యుండునట్లు చేసెను. ఈ యుద్ధమైన తరువాత క్రీ. శ. 1800 లో మైసూరును తమలో తాము పంచుకొనుటకు ఆంగ్లేయుల నిజాంగారి మధ్య శ్రీరంగపట్టణమున ఒక సంధి ఒడంబడిక దస్త్రఖతు చేయఁబడెను. దాని ప్రకారము నిజాం గారికి నామకార్థముగ కడప, కర్నూలు, బళ్లారి, అనంతపూరు చిక్కెను, గాని ఆంగ్లేయుల సైన్యవేతన ఖర్చుల కొరకు ఆంగ్లేయులే యీ ప్రాంతములను ఉంచుకొనిరి. హైదరాబాదు లో ఆంగ్లేయ సైన్యమును హెచ్చించవలసినట్లును తీర్మానించ బడెను. నిజాంగారు ఆంగ్లేయుల అనుమతి లేక, యే యితర రాజ్యముతో యుద్ధము చేయకూడదనియు మరి ఎట్టి సంబంధము ఉంచుకొనకూడదనియు తీర్మానించఁబడెను.

అధ్యాయము 11.

నవాబు సికందరుజా బహాదరు.

క్రీ. శ. 1803_1829.

నవాబు నాసిరుద్దౌలా బహాదరు.

క్రీ. శ. 1829_1857.

---

1. నవాబు ఆసఫ్‌జాసాని మరణానంతరము అతని జ్యేష్ఠ కుమారుఁడు సికందరుజా బహాదరు సింహాసన మెక్కెను. షా ఆలం చక్రవర్తి ఢిల్లీనుండి యితనిని సుబేదారునిగ నియమించుచు ఫర్మాను పంపెను. ఈ ఫర్మాను హైదరాబాదున గల ప్రాంత్యమున లింగంపల్లికి సమీపమున చేరగానే, సికందరుజా స్వయముగ వెళ్ళి అచ్చట దర్బారుచేసెనట. ఈ ఫర్మానును సన్మానించి తన దస్తారులో ఉంచుకొనెనట. నవాబు సికందరుజా యిప్పుడే సింహాసనము ఎక్కెను. వెంటనే మహారాష్ట్రులకును ఆంగ్లేయులకును యుద్ధము ప్రారంభమాయెను. సింధియా హోల్కారువంటి మహారాష్ట్ర సర్దారులు పీష్వా ఆంగ్లేయు

లకు వెరచి వారితో సంది చేసికొన్న కారణముచేత పీష్వా చేసినపని వారికి నచ్చలేదు. టిప్పు సుల్తానువలె వారును ఆంగ్లే యులతో యుద్ధము చేయుటయే మంచిదని తలచిరి. ఉత్తర మున ఆంగ్లేయులు సింధియా హోల్కారును ఓడించిరి. వారు అనేక ప్రదేశములను తమ స్వాధీనము చేసికొనిరి. ఈ యుద్ధ ములో నిజాంగారు ఆంగ్లేయులకు గొప్ప సహాయము చేసి యుండిరి. అందుకొరకు మహారాష్ట్రుల స్వాధీనములోనున్న బరారు, దౌలతాబాదు, జాల్నా, నిజాంగారికి మరల దొరికెను.

2. నవాబు సికందరుజా మిక్కిలి మంచి స్వభావము గలరాజు. వీరి పరిపాలన కాలములో సైనిక సంబంధ విషయ ములలోనేగాక దేశమునకు సంబంధించిన రాజ్యాంగ విషయ ములలోకూడ పూర్తిగా ఆంగ్లేయుల అధికృత మించుచు వచ్చెను. హైదరాబాదు రెసిడెంటు రాజ్యాంగ వ్యవహారము లలో కూడ సలహా నివ్వసాగెను. ఇతఁడు సింహాసన మెక్కి న తరువాతనే మీరుఆలం చనిపోగా, మదారుల్మహాం పద వికి ఎవరు తగినవారను ప్రశంస బయలు దేరెను. సికందరు జాగారి అభీష్ట ప్రకారము మునిరుల్ముల్కు మదారుల్మహా ముగ నియమింపఁబడెను, వాస్తవముగ రెసిడెంటుచే బలవర

చబడిన అధికారము లన్నియు పేష్కారు మహారాజా చందూలాలు గారికి ఒసగఁబడెను. మహారాజా చందూలాలు నియమించఁబడిన తరువాతనే ఒక నూతన సమస్య బయలు దేరెను. ఈ కాలములో ఆంగ్లేయులకు అందరికంటె మహారాష్ట్రులనిన ఎక్కువ భయముగా నుండెను. ఏలననగా భయపడి తాను ఒప్పుకొనిన ఒడంబడిక పీష్వాకు సమ్మతము లేదనిన్ని ఏలాగైన తప్పించుకొనుటకు చూస్తున్నాడనిన్ని ఆంగ్లేయులు ఎరుగుదురు. హైదరాబాదు సైన్యముమీదనే ఆంగ్లేయులు చాలా ఆధారపడి యుండిరి. అయితే యీ సైన్యమునకు తగిన శిక్షణ లేక యుండుటచే రెసిడెంటు రసెలు శ్రద్ధపుచ్చుకొని సవరించుటకు యత్నించెను. కాని, "ఒక ఇబ్బంది వచ్చిపడినది. అదేమన, చెడ్డ ఏర్పాటులు చేతను, జాగీరుదారుల అధికారము ప్రబలుటచేతను ఖజానాలో రూపాయలు లేకపోయెను. కాబట్టి యుద్ధసామగ్రిలన్నియు ఆంగ్లేయులవద్ద నుండియే కొనఁబడ వలసినదనిన్ని దినదినము హెచ్చుచుండు సైన్య ఖర్చులను గాను వడ్డికి అప్పుతీసి ఖర్చు పెట్టవలసినదనిన్ని రసెలు మహారాజా చందూలాలుతో ఏర్పాటు చేసెను. అయితే నిజాం సర్కారువద్ద అసలు యిచ్చుటకు గాని వడ్డి చెల్లించుటకు గాని రూపాయలు లేక యుండెను. ఈ కారణముచేత ప్రభుత్వము మీద అధిక భారము పడుచూ వచ్చెను.

3. నూతన రెసిడెంటు [illegible] హైదరాబాదు నగరములోని పరిస్థితులు ఏమో [illegible] విషయము [illegible] శింప బడెను. అసలు వస్తూనే పత్రాలను ఖర్చులు [illegible] రాష్ట్రము [illegible] దురవస్థపడినదని ఎరిగి, [illegible] లలోని ఏ [illegible] సరి సంబంధకన్నా, [illegible] జాలదని [illegible]. మొట్ట మొదట [illegible] మంచి ఏర్పాటులు చేయసాగెను. జిల్లాలలో [illegible] లేని కారణ[illegible]. ఏ [illegible] మరి [illegible] ప్రతి జిల్లాలో రెండు [illegible] ఒక [illegible] నోటీసు (పని చేయువానిని) నియమించెను. ఆనోటీసుమ్ అ[illegible] లోని సర్కారు ఉద్యోగస్థులకు సలహా యిచ్చుచు పై విచారణ చేయుచుండెను. [illegible] రెసిడెంటు చెప్పిన దానిని [illegible] గవర్నరు జనరలు [illegible] యిచ్చి [illegible]నిచ్చెను. "సైన్య ఖర్చుల బుణము తీర్చుటకు ఉత్తర సర్కారుల పేష్కష్ (కప్పం) నవాబు అసఫ్‌జాసాని కాలమునుండి చెల్లించుచు వచ్చు దానిని శాశ్వతముగా నిలిపివేయవలసినది."

4. నవాబు సికందరుజా బహాదరు కాలములో బొంబాయి మద్రాసు వరకు గట్టి బాటలు వేయబడి [illegible]డెను. పని మధ్యలో బాటసారుల కొరకు మీక్ [illegible] మసీదును, సత్రములను కట్టించి బావులను త్రవ్వించెను. నవాబు

సికందరుజా చనిపోవుటకు ముందు ఆంగ్లేయుల సైన్యము కొఱకు వ్రాసెను సాగరుకు మఱియొక తట్టు హైదరాబాదు నగరమునుండి అయిదు మైళ్ళ దూరమున, యిప్పుడు "సికంద రాబాదు లష్కరు" అని పేరు పొందిన పట్టణమును నిర్మించెను.

5. నవాబు సికందరుజా మరణానంతరము అతని కుమారుఁడు నవాబు నాసరుద్దౌలా బహాదరు హైదరాబాదు సింహాసనము నలంకరించెను. ఇతని కోరికమీద ఢిల్లీ చక్రవర్తి యితనికి "ముజఫరుల్ముల్కు నిజాముద్దౌలా అఫ్జుల్ అరాకిజ్ సల్తనత్ ఆసఫ్‌జా ఫతేజంగ్ సిపాహి సాలార్ రుస్తుమ్ దౌరాక్ అరస్తూయే జమాన్" అను మిక్కిలి మర్యాదతోఁ గూడిన బిరుదులను ప్రసాదించెను. అచ్చట నవాబు నాసరుద్దౌల ఉత్తర హిందూస్థానమున తన జాగీరులో తనకు రావలసిన పన్నును ఢిల్లీ చక్రవర్తిగారికి కానుకగా నిచ్చెను. "ఒడంబడికల ప్రకారము నాకు నా రాజ్యము మీద సంపూర్ణ అధికారముఁ గలదు" అని హేస్టింగ్సుకు వ్రాసెను.

6. హైదరాబాదు సైన్య ఖర్చులు; అప్పుమీది వడ్డి నానాటికి పెరిగిపోవుచుండెను. ఇతర ఖర్చులు కొంచమైనను తగ్గలేదు. ఆర్థిక ఇబ్బందులవలన మహారాజా చందూలాలు

గారు తన పదవిని చాలించుకొనిరి. కొన్ని నెలల తరువాత మరణించిరి.

7. ఇప్పుడు నవాబు నాసరుదౌలా రెసిడెంటు చెప్పినట్లు వినుచుండు దివానునుగాని పేష్కారునుగాని నియమించుట సమ్మతించలేదు. కొన్ని రోజులు మదారుల్మహాం లేక తానే ప్రభుత్వము చేయుచుండెను. తరువాత తానే అనేక మదారుల్మహాములను ఒకరి వెనుక నొకరిని నియమించుచు తీసివేయుచుండెను. అప్పుపైకమును, వడ్డికిగాను చెల్లించ వలసిన విశేష భాగమును తన వద్దనుండి చెల్లించ వేసెను. కాని దానివలన లాభమేమియు లేకపోయెను. ఆంగ్లేయులకు చెల్లించవలసిన ఋణము వడ్డితో పెరిగి పోవుచుండెను. రాజ్యములో మంచి ఏర్పాటులు లేని కారణముచేత ఖర్చులకు ధనము చాలకుండెను. నిజాంగారు ఒక ఆంగ్లేయ కంపెనీవద్ద తన నగలను తాకట్టుపెట్టి ఋణము తీర్పఁ గోరెను గాని, అప్పుడు హిందూస్థానమునకు డల్హౌజీ గవర్నరు జనరలు ఆయెను. అతఁడు యే విధమైన ఆంగ్లేయ కంపెనీ స్థాపించఁబడుటకు సమ్మతించకఁ బోవుటయేఁగాక రూపాయిలను చెల్లించమని తొందర పెట్టెను. హైదరాబాదు నిజాం రూపాయలు చెల్లించలేక యుండిన మొదల తన రాజ్యములోని కొన్ని భాగములను ఆంగ్లేయులకు యిచ్చి వేయునట్లును, అట్లు చేయుటవలన

బడు వనుక ఉపయోగపడుటకేగాక, [illegible] గా చెల్లించవలసిన ద్రవ్యమిచ్చి చెప్పెను. [illegible] ఆంగ్లేయ రెసిడెంటును, జనరలు ఫ్రెజరాల్డులు, [illegible] హైదరాబాదు యొక్కయు అప్పటి అవసరాలను [illegible] యుద్ధ [illegible] అభిప్రాయపడిగా నుండెను. ఆ సమయమున జనరలు ఏమి చేయుటకును సెలవులేక [illegible] చెల్లవని తెలియక గానే ఏదో ఒక నెపమును [illegible] ఉద్యోగమును చాలించెను.

8. ఫ్రెజరు వెళ్ళిపోయిన తరువాత గవర్నరు జనరలు మహాల తొందర పెట్టెను. [illegible] హక్కులన్నియు, [illegible] (ఆ [illegible]) ఆలోచించి, రాజ్యములోని ఏ భాగమును సంపాదించక [illegible] నట్లు లేదని గ్రహించిరి. తుదకు క్రీ. శ. 1853 లో ఆంగ్లేయులకును నిజాముగారికిని మధ్య ఒక ఒడంబడిక జరిగెను. దాని ప్రకారము రాయచూరు దోఆబ్, బరార్, [illegible] మను ఆంగ్లేయుల స్వాధీన మాయెను. ఇక ముందట హైదరాబాదు ఆంగ్లేయ సైన్యముల జీతములు ఆంగ్లేయులే ఆ ప్రదేశముల ఆదాయమునుండి యిచ్చుకొనుచుండెను. నిజాముగారికి దీనికి ఎట్టి సంబంధము లేనట్లును తీర్మానింపబడెను. ఈ ఒడంబడిక జరిగిన ఆరవ రోజు సిరాజుల్ముల్కు కాలము చేసెను. అతని స్థానములో అతని [illegible] మేనల్లుడగు మొదటి సాలారు

జంగు మదారుల్మహామునఁ నియమింపబడెను. అతఁడు ముప్పది యేండ్లు యీ పదవిని అలంకరించెను. ఈ కాలములో ఇతఁడు హైదరాబాదునకు ఒక నూతన తేజస్సును కల్పించెను; మఱియు అభివృద్ధికి మార్గమునుఁ జూపెను.

అ ధ్యా య ము 15.

నవాబు అఫ్జులుద్దౌలా బహాదరు.

క్రీ. శ. 1857—1869.

---

1. నవాబు నాసరుద్దౌలా బహాదరు కాలము చేయగాన అతని జ్యేష్ఠ కుమారుఁడు నవాబు అఫ్జులుద్దౌలా బహాదరు సింహాసనారూఢుఁడాయెను. ఇతఁడు సింహాసన మెక్కిన కాలములో హిందూస్థానములోఁ నంతయు స్థితి గతులు సున్నితముగఁ నుండినవి. ఇతని పట్టాభిషేకమునకు కొన్ని రోజులకు మునుపు ఉత్తర హిందూ స్థానములో నంతయు తీవ్రమైన తిరుగుబాటులు చెలరేగు చుండెను. మీరటు, డిల్లీ, ఝాంసీ, మధ్య హిందూస్థానములో ప్రతి చోట హిందూస్థాని సైన్యము తిరుగఁబడి ఆంగ్లేయులను తమ తమ ప్రదేశములనుండి ఉద్వాసన చేయుచుండిరి, మొగలాయి వంశస్థులలో కడపటి చక్రవర్తి రెండవ బహాదురుషాను డిల్లీ సింహాసనము మీద కూర్చుండ బెట్టిరి. ఇట్టి సమయములో



సర్ సాలార్ జంగు.

తిరుగుబాటుల ఫలములనుండి సర్కారు నిజాం రాజ్యముకూడ తప్పించుకొనలేక పోయెను.

2. ఈ అల్లరులు, అశాంతి మూడు వివిధ భాగములలో చెలరేగెను. ఒకటి షోరాపూరు రాజుయొక్క రాజ్యము రాయచూరునకు సమీపమునకు సమీపమున తిరుగుబాటు. పిమ్మట ఔరంగాబాదులోని హిందూస్థానీ సైన్యములోనొక భాగము అవిధేయతఁ జూపెను. అన్నిటికంటె గొప్ప విషయమేమనగా రాజధానియైన హైదరాబాదులో తుంటరులు మక్క మసీదులో పచ్చ జండాను నిలిపిరి. మఱియొక తట్టు ప్రత్యేకముగ రెసిడెంటు భవనము పైఁబడిరి. మొదటి నుండియే సాలారుజంగు చేసిన యేర్పాటు ప్రకారము యెచ్చటనైనను కొంచెము అల్లరి సూచన కనుపడినచో తత్క్షణమే అది అణచివేయఁబడెను. ఢిల్లీలో తిరుగుబాటు జరిగినపుడు రెసిడెంటు చాలా భయఁపడి సాలారుజంగును పిలిపించి గవర్నరు జనరలు వద్దనుండి తనకు వచ్చిన తంతినిఁ జూపెను. సాలారుజంగు మిక్కిలి ధృఢవిశ్వాసముతో యీలాగు చెప్పెను "మహాశయా! మాకును హైదరాబాదు ప్రజలకును యీ ముచ్చట మూడురోజులుగ తెలియును. తాము నమ్మండి; నా యజమానుని తండ్రిగారు కీర్తిఁగాంచిన నవాబు నాసిరుద్దౌలా బహాదరు తాను చనిపోవునపుడు నాతోనున్న, నాయజ

మానులతో నున్న, గాని పరిణామము తప్పిపోయెను "ఆంగ్లేయులతో చేసికొనిన ఒడంబడిక 'షరతుల' పై ఆధారపడవలసినది; ఏలనన హైదరాబాదు రాజ్యము ఆ యొడంబడిక మీద నిలుచును. ఆంగ్లేయులకు మన శక్తిగొలఁది సహాయపడవలసినది." మొట్టుకు తిరుగుబాటుయొక్క గొప్ప సందిగ్ధావస్థలో గూడ నవాబు అఫ్జలుద్దౌలా బహదూరు, సాలారుజంగు ఉభయులును తిరుగుబాటుల నణచివేసిరి. ఆంగ్లేయులమీది విశ్వాసము అదివరలో యెంతగా వృద్ధిగాంచుచు వచ్చుచుండెనో ఆస్థితిలోనే యిప్పటికిని ఉన్నది గాని అణుమాత్రము తగ్గలేదు.

3. తిరుగుబాటులు అణచబడిన తరువాత హిందూస్థానములో ఆంగ్లేయుల అధికారము మునుపటికంటె ప్రబలినది. ఇప్పుడు సాలార్జంగుయొక్క దూరదృష్టియొక్క మహిమ జనులకు బాగుగ తెలిసినది. క్రీ. శ. 1857 లో పురాతన ఆంగ్లేయ ఈస్టు ఇండియా కంపెనీ అంతరించినది. హిందూదేశ ప్రభుత్వము మధ్యవర్తి లేకుండ సూటిగా ఆంగ్లేయ దేశపురాణి విక్టోరియారాణికి స్వాధీనమాయెను. ఆంగ్లేయ ప్రభుత్వమునకు హైదరాబాదు చూపిన విశ్వాసము పూర్తిగ స్పష్టమాయెను. కాంబట్టి బేరారు ప్రదేశము శ్రీ నిజాం రాష్ట్రములలో చేర్చబడుట యేగాక, రాయచూరు దోఆబ

కూడ నిజాం సర్కారుకు మరల యివ్వబడెను. బరారు కౌలుకు బదులు ఆంగ్లేయ ప్రభుత్వము ఋణమును తీర్చమని నిజాంగారిని అడుగకూడదు. తిరుగుబాటు తరువాత వరకు హైదరాబాదునకు ప్రత్యేకముగ నాణెములు లేకుండెను. వాడుకలోనున్న నాణెములమీద ఢిల్లీ చక్రవర్తి పేరు చెక్కం బడియుండెను. ఇదేరీతిగ డక్కను మొహరులమీద శ్రీ నిజాం గారి పేరను ఢిల్లీ చక్రవర్తి పేరుతోకూడ చెక్కబడుచుండెను. తిరుగు బాటునకు తరువాత ఢిల్లీ చక్రవర్తియగు బహాదూరు షాను ఆంగ్లేయులు రంగూనులో చెఱంబెట్టిరి. ఈ కారణము చేత మొగలాయి ప్రభుత్వము అంతరించెను.

4. తిరుబాటుకు తరువాత హిందూస్థానములో తిరిగి శాంతము స్థిరపడగానే సాలారుజంగునకు నూతన రాజ్యాంగ యేర్పాటులుచేయం నవకాశము లభించినది. నేడు హైదరా బాదులోని ఏర్పాటులన్నియు మొదటి సాలారుజంగుగారి కాలములో మొదలు పెట్టంబడినవి. మొట్ట మొదట రాజ్యము నంతయు నాలుగు సుభాలుగను, పదునేడు జిల్లాలుగను, మరియు ననేక తహాసీలులుగను భాగించెను. రాజ్యములో నంతయు సుబేదారుడు, తాలూకుదారుడు తహాసీలుదారుడు ఆయాభాగములలో నియమించబడిరి. రాజ్యమునంతయు సరిగ సాలార్ జంగుగారు పైమాయిషి చేయించెను. పన్నుల

విషయముగ చట్టములను నియమించెను. ఇదివరలో న్యాయస్థానములు చిక్కులి దుస్థితిలోనుండెను. ఒకనొక్కప్పుమీరులకుగాని, మరి యొక్క తట్టుదొంగలకుగాని బందిపోటుదొంగలకుగాని న్యాయస్థానములు, న్యాయమూర్తులు అంటలక్ష్యమే లేకయుండెను. రాజధానిలో సాలారుజంగు బహాదరు న్యాయస్థానముల సంఖ్యను హెచ్చించుటయేగాక, ప్రతిజిల్లాలోను ఒక ప్రధాన న్యాయమూర్తిని, ఒక మున్సిఫును నియమించెను. నూతన ఏర్పాటులను సరిగా అమలులోనికి తెచ్చుటకు పోలీసు శాసనలసియుండెనని విశదమగుచునది. కాబట్టి పోలీసుశాఖ నియమించబడెను. హైదరాబాదులో ఒక "మజ్లిసు మాల్గుజారీ" (పన్నుకు సంబంధించిన ఆలోచన సభ) ఒక "మోతమది" స్థాపించబడెను. సాలారుజంగుగారు చేసిన నంస్కారముల నన్నిటిలో బహుశా చిక్కు ముఖ్యమైనది హైదరాబాదులో "దారుల్ ఉలూమ్," "మదరస ఆలియా" స్థాపించబడుట. ప్రతిజిల్లాలోను రెండు పాఠశాలలనుస్థాపించెను. ఈరీతిగా హైదరాబాదుయొక్క ఉత్తరోత్తర అభివృద్ధికి పునాది వేసెను.

అధ్యాయము 16.

నవాబు మీరు మహాబూబు అలీఖాను

బహాదరు గవర్నమెంటు.

(క్రీ. శ. 1869 — 1911)

1. నవాబు అపుజులుద్దౌలా బహాదరు చనిపోయిన తరువాత అతని కుమారుడు నవాబు మీరు మహబూబ్ అలీఖాను (యితనిప్రఖ్యాతి నామము మహబూబ అలీపాషా) మూడేండ్ల వయస్సుననే సింహాసన మెక్కెను. గవర్నరు జనరలుయొక్క మంజూరితో ప్రభుత్వమును జరపుటకు నవాబు సాలార్జంగుగారును నవాబు షంసులుమ్రాగారును ట్రస్టీలుగా నియమింపఁబడిరి. కీర్తిశేషులైన అలాహజ్రతు కాలములో ప్రారంభదశలోకూడ యీ యిరువురు ఖ్యాతిఁగాంచిన అమీరులే పైవిచారణఁజేయుచు కార్య నిర్వాహము చేసిరి. కీర్తిశేషులైన నవాబు అపుజులుద్దౌలా కాలములో ప్రారంభింపఁబడిన సంస్కారములన్నియు యిప్పుడు చక్కగా వాడుకలోనికి వచ్చి పూర్తిచేయఁబడినవి. అలాహజ్రతు సింహాసన మెక్కుటకు ఆఱువదు ఏండ్లు తరువాత నవాబుసాలార్ జంగుబహాదరు

బరారు సుభాను తిరిగి సంపాదించుటకు ప్రయత్నించు ఉద్దేశముతో లండనుకు వెళ్ళెను. అచ్చట వీరికి అత్యుత్తమైన స్వాగత మివ్వఁబడెను. కాని బరారు వాపసు దొరకలేదు. క్రీ. శ. 1877 లో విక్టోరియా మహారాణి "కైసరుహింద్" అను బిరుదును వహించెను. దీనిని ప్రకటించు నిమిత్తము గవర్నరు జనరలు లార్డ్ లిట్టన్ డిల్లీలో ఒక గొప్ప దర్బారును చేసెను. అందుకు హిందూస్థానములోని గొప్ప గొప్ప రాజులు పాల్గొనుటకు ఆహ్వానించఁబడిరి. నవాబు సాలారుజంగుకూడ తన యజమానుఁడు ఆలా హాజ్రితును పిలుచుకొని యీదర్బారుకు వెళ్ళెను. అచ్చట వీరికి గొప్ప సన్మానము జరిగెను.

2. ఇది జరిగిన కొన్ని సంవత్సరముల తరువాత నవాబు సాలారుజంగు పూర్తిగ ముప్పది ఏండ్లు మదారులు మహాము పదవిని అలంకరించి, బుద్ధి కుశలతతోను, విశ్వాసముతోను మువ్వురు యజమానులక్రింద పనిచేసిన తరువాత కాలధర్మము నొందెను. ఈ వియోగము మహబూబు అలీపాషాకు అపార విచారమును కలిగించి వారి కన్నులనుండి ధారధారగా కన్నీరు ప్రవహింపఁజేసెను. తరువాత ఒక సంవత్సరమునకు అతనికి యుక్తవయస్సురాగా విక్టోరియా చక్రవర్తిని తరపున వైసరాయి రిప్పను ప్రభువు హైదరాబాదునకు వచ్చి పట్టాభి



హిజ్ ఎక్సలెన్సి మహారాజా
సర్ కృష్ణప్రసాదు బహద్దుర్ వారు.

భిషేక మహోత్సవములో తానుదర్బారునకువచ్చి అందులో పాల్గొనెను. నిజాం రాజ్యమునకు వచ్చిన ప్రథమ వైసరాయి వీరే. ఇతనికి తరువాత ప్రతి వైసరాయి తన పాలన కాలములో ఒక తూరి అవశ్యము హైదరాబాదునకు వచ్చుట ఒక ఆచారమాయెను. సాలారుజంగు మరణనంతరము ఏర్పడిన ప్రభుత్వ నిర్వాహక సభలోఁ నతి ముఖ్యమైన సభ్యుఁడు రెండవ సాలారుజంగు కొంతకాలమువరకు వీరు మదారుల్మహాము పదవిని కూడ అలంకరించిరి. వీరికి తరువాత సర్ ఆస్మాజాగారు వారికి తరువాత సర్ వికారుల్, మాత్రిగారుతదనంతరముమహారాజా సర్ కిషన్ ప్రసాదు బహాదయు మునస్సుల్తనత్ 'మదారుల్మహా ముగఁ నియమింపఁబడిరి,

౩. మహబూబుఅలీ పాషా కాలములో ఆంగ్లేయ ప్రభుత్వమునకు సమయముపడినపుడు సహాయముచేయుటకు ఒక మంచి శిక్షణపొందిన సైన్యము ఏర్పాటు చేయఁబడెను. దీనికి "ఇంపీరియల్ సర్వీస్ ట్రుప్పు" అని పేరు. పిమ్మట విక్టోరియా చక్రవర్తినియొక్క డెబ్బది ఒకటవ జన్మదిన మహోత్సవమునకు సమస్తము సిద్ధముచేయఁగా నిజాంగారు తన తరపుననుండి నవాబు సర్ వికారులుమాత్రి బహాదరు గారిని లండనుకుపంపెను. అచ్చట వారికి వైభవముతో విందు జరిగెను. క్రీ. శ. 1902లో ఏడవ ఎడ్వర్డు చక్రవర్తియొక్క పట్టాభిషేక సమయమున వైసరాయి ఢిల్లీలో దర్బారు చేసెను,

అందులో పాల్గొనుటకు మహాబూబ అలీపాషా ఢిల్లీకి వెళ్ళెను అప్పుడు వారితో యువరాజైన నవాబు మీరు ఉస్మాన్ అలీఖాను బహాదరు, మదారుల్మహాము మహారాజ సర్ కిషన్ ప్రసాదు బహాదరు యమునె సల్తనతు వెళ్ళిరి.

4. క్రీ. శ. 1902 లోనే కర్జను ప్రభువు పట్టుపట్టుట చేత, బరారును గురించి శాశ్వతమైన గుత్త పత్రము వ్రాయఁబడెను. దాని ప్రకారము అచ్చటి ఏర్పాటులన్నియు ఆంగ్లేయ ప్రభుత్వము చేతిలోఁనుండునట్లును, ప్రతిసాలుకు నిజాం ప్రభువు గారికి ఇరువది ఐదు లక్షల రూపాయలు పన్ను చేరునట్లు ఏర్పాటు ఉండెను మరియు ఆలా హాజ్రతు గారి జన్మదినము నాడు బరారుకు రాజధానియైన అమరావతిలో ఆలా హాజ్రతుగారి పతాకము పై కెక్కించునట్లును. ఇరువది ఒకటి గుండ్లు వేసి సలామీ యిచ్చునట్లును ఆపత్రము నందు సూచింపఁబడెను.

5. ఈ కాలములో హైదరాబాదు రాజ్యములో వివిధ సంస్కారములు చేయఁబడినవి. ఒక ఉన్నత న్యాయ స్థానము స్థాపింపఁబడెను. దారులు లూం ఫాఠశాలవృద్ధిబ తేఁబడెను. అనేక పాఠశాలలుస్థాపింపఁబడినవి. ఐదవ జార్జి చక్రవర్తి అప్పుడు యువరాజుగా (ప్రిన్స్ ఆఫ్ వేల్స్) నుండి

హైదరాబాదు వచ్చినపుడు. వారి రాకకు స్మారక సూచకము గా ఒక జనానా వైద్యశాల, ఒక వైద్య విద్య నేర్పు పాఠ శాల స్థాపించఁబడినవి.

6. ప్రజల మేలుకొరకు, వారి సుఖముకొరకు, వివిధ శాఖలు ప్రభుత్వమునందు నియమించఁబడెను. మఱి యు మొదటినుంటి ప్రభుత్వమును ఉత్తమ పద్ధతులలో నడపుటకు మదారుల్మహాము, మొయినుల్మహాములు, వీరి సభ నొక దానిని స్థాపించిరి. "క్యాబినెట్ కౌన్సిలు" (అనగా అంతరంగ సభ) అని దాని నందురు. ప్రజల అభిప్రాయములను తెలుపు టకును, చట్టములను చేయుటకు అవకాశమిచ్చుటకును ఒక శాసన సభ నియమించఁబడెను, ఈ సభలో మంత్రులు, గొప్ప గొప్ప ఉద్యోగస్థులేగాక. రాజ్యములోని పెద్ద మను ష్యులును, అనగా జాగీర్దారులు, సాహుకారులు, రులు న్యాయవాదులు (వకీళ్ళు) కూడ ప్రతినిధులుగా నియ మించఁబడిరి.

7. మహబూబు అలి పాషాకు తన ప్రజలయెడగల ప్రేమ ప్రసిద్ధి కెక్కిన "మూసీనది వరద" వచ్చినపుడు వెల్లడి ఆయెను. ఈ వరద దేశమునకు చాల నష్టమును కలుగఁజేసెను. ఈ వరద ఎంత తీవ్రముగఁ నుండెనో-యీ క్రింది విషయమును

బట్టి గ్రహించనగును. ఒక తట్టు పత్తరుగట్టి, మరియొకవైపు అఫ్‌జల్‌గంజ్, నీటిలో మునిగి పోయెను. వంతెనలన్నిటిమీద నీరు వెల్లువగా పోవుచుండెను, నూర్ల కొలది ఇండ్లు కూలి పోయెను. వేలకొలది జనులు వెల్లువలో కొట్టుకొని పోబడి మడిసిరి. మహబూబుఅలీ పాషా యీవిపత్తును గురించి వినగానే, ఫలక్‌నామా నగరునుండి అఫ్‌జల్‌గంజునకు తానే బయలుదేరివచ్చి తన ప్రియమైన ప్రజల సంభ్రమమునుజూచి దుఃఖించి తక్షణము యీ ప్రకారము ఆజ్ఞాపించెను. "రాజ భవనములు, ప్రభుత్వ కచ్చేరీ స్థానములు, నా ప్రియమైన ప్రజలకొరకు తెరచి యుంచబడవలసినది. అందఱికి సర్కారు తరపున అన్న పానాదులు యిప్పించవలసినది." మహబూబు అలీపాషా తన దయాళుత్వమువలనను, తన ప్రజల యోగక్షేమములను గోరుటచేతను సర్వజనప్రియుండుగా నుండెను. క్రీ. శ. 1911 లో అతఁడు మరణించగా. ప్రజలు మిక్కిలి దుఃఖపరవశులైరి.



ప్రధానామాత్యులు

హిజ్ ఎక్సలెన్సీ రైట్ ఆసరబుల్

నవాబు సర్ హైదర్ నవాజ్ జంగ్ బహాద్దుర్ వారు.

అధ్యాయము 17.

ఆలా హాజ్రతు నవాబు మీరు ఉస్మాన్ అలీఖాన్ బహాదరు

సుల్తాను లులూమ్ ఖుద్దుల్లా ముల్క్

వ సల్తనతె ఖుస్రూ డక్కను వ బరారు.

క్రీ. శ. 1911 లో సింహాసన మెక్కుట.

1. ప్రస్తుతము మన రాజు నవాబు మీరు ఉస్మాన్ అలీఖాను బహాదరుగారు క్రీ. శ. 1911 లో హైదరాబాదు సింహాసనము నెక్కిరి. తత్క్షణమే ప్రభుత్వపు ప్రతిశాఖను సవరింప సాగిరి. వారు యువరాజుగా నుండిన కాలములో వారి విద్యాభ్యాసమునకును, శిక్షణకును మంచి ఏర్పాటులు చేయఁబడి యుండెను. నియమిత దినమున ప్రతిశాఖయొక్క కార్యదర్శి తన శాఖకు సంబంధించిన రాజ్యాంగ విషయములను గురించిన కాగితములను వారి ముందర పెట్టుచుండెను. ఆరీతిగ ప్రభుత్వకార్యములలో చక్కని అనుభవమును సంపాదించుకొనిరి. మొట్టమొదట మహారాజ సర్ కిషన్ ప్రసాదు బహాదరుగారిని ప్రధాన మంత్రిగఁ నియమించెను. అటు తరువాత

మూడవ సాలారు జంగు బహాదరును మదారుల్మహాముగ నియమించిరి. పిమ్మట ఐదు సంవత్సరములకు తానే మదారుల్మహాము పనిని కూడ చూచుచు వచ్చెను. ప్రతి శాఖ లోని పని మీద తన దృష్టి పడిన తరువాత అచ్చటి పనులు బహు చక్కగా జరుగుచుండెను. అప్పుడు వైస్రాయి సభలో సభ్యుడుగా నుండి పనిచేసి వచ్చిన సర్ అ[illegible]ము గారిని రప్పించి, దేశాభివృద్ధికి అనుకూలమైన నూతన ఏర్పాటుల చిత్తును సిద్ధపఱచునట్లు ఆజ్ఞాపించెను. ఈ చిత్తును మంజూరీ చేయుచు ప్రభువుగారు సర్ అలీ ఇమామును మొదట సదరు అజంగా, నియమించిరి అతని తరువాత నవాబు వలీయుద్దౌలా బహాదరు గారిని మఱుసరం సదరు ఆజంగా నియమించిరి. తుదకు, నిజాం ప్రభువుగారు కీర్తిశేషులైన తన ప్రియమైన తండ్రిగారి పురాతన మదారుల్మహాం మహారాజ సర్ కిషన్ ప్రసాదు బహాదరు యమనె సల్తనతును మరల రప్పించి నూతనముగ సదరు ఆజం ఉద్యోగము నొసగెను. నూతన ఏర్పాటుల ననుసరించి పురాతన కాబినెటు కౌన్సిలుకు బదులు ఒక క్రొత్తసభ "బాబెహుకూమత్" స్థాపించఁబడెను. దానిలో ఏడుమంది మదారుల్మహాములు సభ్యులైరి. ఆ సభకు సదరు ఆజం అధ్యక్షుడాయెను. మదారుల్మహాము అను ఉద్యోగమునే తీసివేసిరి.

2. ఈ ఏర్పాటులవలన ఆలా హజ్రతుగారిసింహాసనాయకమైన కాలములో మన రాజ్యము నానాటికి విశేష అభివృద్ధిఁ గాంచినది. మన ప్రభువుగారి పట్టాభిషేక మహోత్సవ కాలమున మన రాజ్యముయొక్క ఆదాయము నాలుగు ఇంచుమించుగా అయిదుకోట్ల రూపాయలు ఉండినవి. నేడు అదే ఎనిమిది కోట్లకు మించిపోయినది. ఆదాయ పరిస్థితులను నిర్వహించుటలోను, ఆదాయముకు హెచ్చించుటలోను, ప్రస్తుత సదరు ఆజంగారు రైటు ఆనరబులు నర్ అక్బరు హైదరీ నవాబు హైదరునవాజ్ జంగు నిరుపమాన సామర్థ్యము గలవారు. తాను ఆర్థికశాఖకు సదారుల్మహాముగాఁ నుండినపుడు వారు చేసిన అమూల్యమైనపని ఎప్పటికి జ్ఞాపకము డగలేదు.

ప్రజలమేలు సౌఖ్యముకొఱకు నూతన ఏర్పాటులు చేయఁబడెను. "ఆరాయషబల్దా", "తామీరాతు ఆమ", "ఆబ్ పాషి" వంటి ముఖ్యమైన శాఖలు విశేష ఆభివృద్ధినిఁ గాంచుచున్నవి. హైదరాబాదు నగరముయొక్క శృంగారమును అభివృద్ధిఁజేయుటకు బాటలు వెడల్పుగ వేయబడినవి. పాఠశాలలు, వైద్యశాలలు, సర్కారీ కచ్చేరీలు వీనికొఱకు దివ్యమైన భవనములు నిర్మింపఁబడినవి. బీదసాదలు నివసించుటకు ఇండ్లు కట్టఁబడి తక్కువ కిరాయలకు ఇవ్వఁబడినవి. హైదరాబాదు నగరమునుండి బయటికి రానుపోను అనుకూల

ముగ నూర్లకొలది మైళ్లకు గట్టి రోడ్లు వేయబడినవి, నిజాం సాగరు, హిమాయతు సాగరు వంటి పెద్ద చెరువులు త్రవ్వించబడినవి.

3. తన ప్రియమైన ప్రజల విద్యాభ్యాసము కొఱకు నిజాం ప్రభువుగారు ధనమును విరివిగా ఖర్చుపెట్టుటకు తన ఖజానా తలుపులను తెరచియుంచెను. ప్రాథమిక విద్యను ఉచితముగా చేసి చిన్న బాలబాలికలకును బీదసాదలకును కూడ విద్య అందుబాటు చేసెను. ఆలా హజ్రతు గారు సింహాసన మెక్కినది మొదలు నేటివరకు ప్రాథమిక పాఠశాలల సంఖ్య రెండున్నర రెట్లకంటె మించి పెరిగి పోయినది, ఉన్నత విద్య విషయములో ఆలా హజ్రతుగారి కాలము హిందూ దేశముయొక్క చరిత్రలో సువర్ణాక్షరములతో వ్రాయదగి యున్నది. ఏలనన వీరి కాలములోనే "జామె ఉస్మానియా" (ఉస్మానియా విశ్వ విద్యాలయము) స్థాపించబడినది. దాని వలన దేశమును ప్రేమించువారియొక్క ఆశలు, అభిమానములు నెరవేరినవి.

4. ఆలా హజ్రతు గారి కాలములో క్రీ. శ. 1936 లో బరారు విషయమై ఆంగ్లేయ ప్రభుత్వముతో ఒక ఒడంబడిక ఏర్పడినది. ఈ నూతన ఒడంబడిక ప్రకారము ఇకముందు బరారు

సుభాలో ఆంగ్లేయ జండా యెచ్చట ఎగిరినను అచ్చట నిజాం ప్రభువుగారి జండాకూడ ఎగురవలసినదనియు, మధ్య సుభాల కును బరారునకును రాజధానియగు నాగపూరులో నిజాం ప్రభువుగారి ఏజంటు ఉండవలసినదనియు, బరారు మసీదుల లో నిజాం ప్రభువుగారిపేర ఖుత్బా చదవించవలసిన దనియు బరారు ఆదాయమునుండి సాలుకు ఇరువది ఐదులక్షల రూపా యలు మునుపటివలెనే సరిగా నిజాంగారికి దొరుకుచుండునట్లు ను. డక్కను ప్రభువులకు "హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ నిజాం ఆఫ్ హైదరాబాదు, వ, బరారు" అను బిరుదు ఉండగల దనియు, యువరాజునకు "హిజ్ హైనెస్ ప్రిన్సు ఆఫ్ బరారు" అను బిరుదు ఉండగలదనియు, తీర్మానించబడెను.

బరారును గురించి ఏర్పడిన యీ నూతన ఒడంబడిక విషయములో రైట్ ఆనరబుల్ సర్ అక్బరు హైదరీ నవాబు హైదర్ నవాజ్‌జంగు బహాదరుగారు చూపిన సామర్థ్యమును, విశ్వాసమును చూచి నిజాం ప్రభువుగారు మిక్కిలి ప్రశం సించిరి. క్రి. శ. 1937 లో మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహాదరు యమనె సల్తనతె తనకు వృద్ధాప్యము వచ్చినందున ఉద్యోగమునుండి తన్ను తొలగించమని మనవి చేసికొనగా, నిజాం ప్రభువుగారు మహారాజా గారి సేవను ప్రశంసించి తన సంతోషమును వెల్లడించుచు, అతని మనవిని మంజూరు

చేసెను. రైట్ ఆనరబుల్ సర్ అక్బరు హైదరీ నవాబు హైదరు నవాజ్ జంగు బహాదరును "సదర ఆజం బాబహుకూమతు"గా నియమించిరి.

5. ఇప్పుడు బరారు ప్రశంస తీరి నాలుగే నెలలు గడచినవి. హైదరాబాదు బరారు ప్రజలకు తమ ప్రభువు యొక్క "రజతోత్సవము"ను (సిల్వరు జూబిలీ) జరిగించు భాగ్యము లభించెను. మన ప్రభువుగారు ఇరువది అయిదు ఏండ్లు ఆరోగ్యముతోను ఆనందముగను రాజ్యమును పాలించినందులకు యీ ఉత్సవము ప్రజలచే జరుపఁబడెను. రాజ్యములోని ముసల్మానులు, పారసీకులు, క్రైస్తవులు, హిందువులలో సమస్త జాతులును, అందరు మనఃపూర్తిగా యీ యుత్సవమున పాల్గొనిరి. ప్రభువుగారిని "ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధిరస్తు" అని దీవించిరి. హైదరాబాదు నగరముననే గాక ప్రతి జిల్లాలోను, ప్రతిగ్రామములోను, ప్రజలు పండుగలనుఁ జేసికొనిరి. ప్రభువుగారిని అభినందించు సభలు కూడినవి, నగరములోని పెద్ద పెద్ద భవనములు దీపములతోఁ నలంకరింపఁబడెను. బీద సాదలకు అన్నప్రదానము చేయఁబడెను.

ఈ సందర్భములో హైదరాబాదులో నొక గొప్ప దర్బారు జరిగెను. ఆ దర్బారులో ప్రతి జాతివారి యొక్కయు ప్రతి మతస్థులయొక్కయు ప్రతినిధులుచేరి ఒక అడ్రెసును (విన్నపమును) ఒక కాస్కేటును ప్రభువుగారికి సమర్పించిరి. రజతోత్సవ స్మారక సూచకముగా బాగెఆమ్‌లో జూబిలీహాలు ఒకటి తయారు చేయఁబడెను; మరియు కాస్కేటు మొదలైన వానిని ఉంచుటకు ఒక అందమైన భవనము నిర్మించఁబడెను.

6. జూబిలీ మహోత్సవ దర్బారులో మన ప్రభువు గారు తన ప్రజల అడ్రెసునకు జవాబు యిచ్చుచు యీ ప్రకారము చెప్పిరి. "మాపూర్వీకులు తమ ప్రజల యోగక్షేమముల నుద్దేశించి సదా వారి మేలుకొరకు పాటు పడుచుండిరి. సర్వ మతస్థులను పక్షపాతములేక గౌరవించు చుండిరి. నేనును వారి మార్గమున నడచువాఁడను."

వివిధ మతస్థులతో స్నేహభావము పెరుగుచున్నది. హిందువుల దేవాలయములు క్రైస్తవుల కోవెలలు, సిక్కుల గురుద్వారములు, యివన్నియు నిజాం సర్కారు సహాయమును పొందుచున్నవి. వివిధ మత కార్యములకొరకు భూములు జాగీరులు యివ్వఁబడియున్నవి. సంవత్సరముల కొలది యిటి

మిత్రీభావమువలన వివిధ మతస్థులు కలిసి మెలసి శాంతముతో తమ జీవితములను గడుపుచున్నారు. మనప్రభువుగారు నిజాం ప్రభువులయొక్క ఆసఫ్‌జా వంశస్థులు వర్ధిల్లుదురు గాక, ప్రజలు వారిని సత్కరించుచు, వారియందు విశ్వాసము గలవారుగ నున్నారు.

సమాప్తము.

ప్రశ్నలు

అధ్యాయము 1.

1 హిందూ దేశముయొక్క పటమును వ్రాసి, అందలి గొప్ప గొప్ప పర్వతములను నదులను వ్రాసి చూపుము.

2. మరట్వాడ, తెలంగాణా, కర్ణాటకములో ఏ ఏ జాతివారు నివసించుచున్నారు ?

అధ్యాయము 2.

1. దక్కనులో ఏ ఏ భాషలు మాటలాడ బడుచున్నవి ?

2. పురాతన ద్రావిడీల నాగరికతను వర్ణించుము.

3. రామాయణములోని శ్రీరామచంద్రమూర్తికథను నీసొంత మాటలలో వ్రాయుము.

అధ్యాయము 3.

1. మహాత్మా గౌతమ బుద్ధుని జీవితమును గురించి విషయములను వ్రాయుము.

2. బౌద్ధ మతధర్మము లేవి ? అవి ఏ ఏ చోట్ల వ్యాపించినవి ?

3. సికందరు ఆజంయొక్క దండయాత్రమరియు అతనితరువాత కాలములోని యవనులు (గ్రీకులు) హిందూస్థానమునకు వచ్చిపోయిన విషయములను వ్రాయుము.

4. అశోక మహారాణియులడెవరు? ఇతనికి దక్కనుకు ఏమి సంబంధము?

అధ్యాయము 4.

1. ఆంధ్రుల చరిత్రను వ్రాయుము.
2. అజంటా, ఎల్లోరా గుహలు ఏఏ కాలములలో చెక్కబడినవి.
3. చీనాదేశ పంచాయులనుగురించివ్రాయుము. వారుదక్కనును గురించి యేమి వ్రాసిరి?
4. రాష్ట్రకూటులు, పల్లవులు,—వీరిని గురించి సంగ్రహముగ వ్రాయుము.
5. లింగాయతు మతమును స్థాపించినవాడెవడు? ఆమత ధర్మములను వివరించునది.

అధ్యాయము 5.

1. హంజ్రతుమహమ్మదు పైగంబరుగారిని గురించిసంగ్రహముగ వ్రాయుము. ఇస్లాంమతము ఎట్టి ధర్మములను బోధించును?
2. ఉత్తర హిందూస్థానమువారు దక్కనును జయించిన విధమును సంగ్రహముగ వ్రాయుము.
3. సుల్తాన్ మహమ్మదుబిన్ తొగ్లకు ఎవరు? ఇతని గుణములను దెలుపుము. దేవగిరి,(దౌలతాబాదు)ని హిందూస్థానమునకు రాజధానిగ ఏల చేసెను?

అధ్యాయము 6.

1. దౌలతాబాదు తిరుగుబాటువలన దక్కను చరిత్రలో ఒక నూతన అధ్యాయము ఎట్లు ప్రారంభమగుచున్నది?
2. సుల్తాన్ నాసరుద్దీన్ ఇస్మాయిల్‌ను గురించి నీకేమి తెలియును?
3. మొదటి బహ్మనీ ప్రభువులు సింహాసన మెక్కినంతవఱకు వారి చరిత్రను వ్రాయుము.
4. మహమ్మదుషా బహ్మనీ యొక్క రాజ్యపరిపాలననుగురించి సంగ్రహముగ తెలుపుము.
5. రెండవ మహమ్మదుషా ప్రజల మేలుకొరకు రాజ్యములో చేసిన ఏర్పాటులేవి?
6. ఫిరోజుషా బహ్మనీ ముస్లిములు కానివారితో ఎట్టి ప్రవర్తన కలిగియుండెను?
7. సుల్తాన్ అహ్మదుషాను గురించి నీకు తెలిసిన దానిని వ్రాయుము. దక్కను రాజ్యమునకు రాజధాని గుల్బర్గా నుండి బీదరుకు ఏల మార్చఁబడెను?

అధ్యాయము 7.

1. సుల్తాన్ అలాయుద్దీన్ బహ్మనీ ప్రజల మేలుకొరకు చేసిన పనులను వివరించుము.
2. విజయనగరరాజు దేవరాయలు తన ముసల్మానులు ప్రజల యెడ ఎట్లు వర్తించెను?

3. ఈ క్రిందివానిని గురించి సంగ్రహముగ వ్రాయుము మక్దూమ జహానర్గిస్ బేగమ్; హుమాయూన్ షాబహమ్మనీ, నిజాంషా, అమీరు బరీద్.

4. మహమూదు గవాను చేసిన ఏర్పాటులను వ్రాయునది.

5. మహమూదు గవానుయొక్క మరణము ఎట్లుసంభవించెను? దక్కను ప్రభుత్వముమీద దాని ప్రాబల్య మెట్టిది?

6. పోర్చుగీసులు హిందుస్థానమునకు వచ్చుట, అప్పటివారు స్థిరపరచుకొన్న విధమును వర్ణించుము

7. ఇతర రాజ్యములకును యూసఫ్ ఆదిల్ షాకును ఎట్టి సంబంధములుండెను?

8. అహమ్మదునగరు, గోల్కొండ రాజ్యములు ఎట్లుప్రారంభ మయ్యె?

అధ్యాయము 8.

1. బరారుయొక్క ఇమాద్ షాహీ ప్రభుత్వ విషయమై నీకేమి తెలియును?

2. ఇబ్రాహీం అదిల్ షా బీజాపూరు చరిత్రలో ఏ ఏ కారణ ములచేత ప్రసిద్ధిగాంచెను?

3. అలీ ఆదిల్ షాయొక్క చరిత్రను వ్రాయుము.

4. తల్లికోట యుద్ధము ఎవరెవరి మధ్య జరిగెను? దీనివలన నీవు నేర్చుకొన్న విషయములేవి? ఆ యుద్ధఫలములేవి?

5. అక్బరు చక్రివర్తిని గుఱించినవిషయములను, వివరించుము:

6. చాంద్‌బీబీ దక్కను చరిత్రలో ఏల ప్రసిద్ధిగాంచెను?

7. మొగలాయీలు అహమ్మదునగరునుజయించినవిషయమును గురించి వ్రాయుము.

8. మలిక్ అంబరు అహమ్మదునగరును నశించకుండ ఎట్లు రక్షించెను.

9. మలిక్ అంబరు చేసిన నూతన ఏర్పాటులను వివరించుము. మరియు నితఁడు నచ్చటి ప్రజలకు ఎట్టి సేవనుఁ జేసెను?

10. హైదరాబాదు నగరము యొక్క పునాదిని గుఱించి వ్రాయుము. ఇచ్చటి ఏ ఏ కట్టడములు మహమ్మదుకూలీ కుతుబ్ షా, మహమ్మదు కుతుబ్ షా కట్టించినవి యిప్పుడు ఉన్నవి?

అధ్యాయము 9.

1. షాజహాను పాదుషా కాలములో మొగలుల దక్కనీసుభాల పేర్లను వ్రాయుము. మొగలులు తమ స్వాధీనముచేసికొనని రాజ్యములతో ఎట్టి సంబంధములు కలిగియుండిరి?

2. మొగలాయి ప్రభుత్వము తమ ప్రజలలో మునల్మానులు కాని వారితో ఎట్లు వర్తించుచుండిరి?

3. శివాజీయొక్క చరిత్రము అతఁడు పుట్టినది మొదలు అతని పట్టాభిషేకమువరకు వ్రాయుము.

3. ఔరంగజీబు బీజాపూరును ఏల తన రాజ్యములో కలుపుకొనవలసి వచ్చెను?

5. గోల్కొండ మీద మొగలాయీల దండయాత్రను, కుతుబ్ షాహీల అపజయమును గురించి వర్ణించుము.

అధ్యాయము 10.

1. ఔరంగజీబు చనిపోయినది మొదలు ఫరుక్‌సీరు పట్టాభిషేకమువరకు, మొగలాయి ప్రభుత్వ చరిత్రను సంగ్రహముగ వ్రాయుము.

2. హాజ్రతు మొదటి ఆసఫ్‌జా చరిత్రవారు ఢిల్లీలో మంత్రిగా యుండిన కాలము వరకు వ్రాయుము.

అధ్యాయము 11.

1. మొదటి ఆసఫ్‌జా దక్కను ప్రభువుగా నుండునపుడు సుభా దక్కను ఎచ్చటినుండి ఎచ్చటివరకు వ్యాపించియుండెను?

2. హాజ్రతు మొదటి ఆసఫ్‌జా దక్కనులో ఎట్టి ఏర్పాటులను చేసెను?

3. బాలాజీ విశ్వనాధ, బాజీరావు పీష్వాలను గురించి నీకేమి తెలియును?

4. దక్కనులో ఆంగ్లేయులు, ఫ్రెంచివారువచ్చుటయు, ఆచ్చట చేరుకొనుటను గురించిన చరిత్రము వివరించుము.

అధ్యాయము 12.

1. నవాబు నాజరుజంగు కాలములో దక్కనునకును కర్ణాటకమునకును అంతఃకలహమును. యీ అంతఃకలహములో ఆంగ్లేయులు, ఫ్రెంచివారు పాల్గొనిన చరిత్రను వ్రాయుము.

2. నవాబు ముజఫరుజంగ్ ఎవరు? వారి ప్రభుత్వమును గురించి వ్రాయుము.

3. నవాబుసలాబత్ జంగుయొక్క కాలములో డూప్లే, క్లైవు వీరి ప్రవర్తనను గురించి వ్రాయుము. మొట్ట మొదట "ఉత్తర సర్కారులు" యూరోపియనుల స్వాధీనమెట్లు ఆయెను ?

4. నవాబు సలాబత్ జంగు ప్రభుత్వము చేసినప్పుడు దక్కనులో ఏ భాగమును వదులుకొనవలసి వచ్చెను ?

అధ్యాయము 13.

1. ఉత్తర సర్కారులు, కర్ణాటకము ఆంగ్లేయుల స్వాధీనమెట్లు ఆయెను

2. ఈ క్రిందివారిని గురించి నీకేమి తెలియును? నానాఫడ్నవీస్ మీర్జుమలా; మహమ్మదు ఆలీఖాన్ వాలాజా

4. రైమాండ్ ఎవరు? అతడు హైదరాబాదులో తన పలుకుబడిని ఎట్లు స్థిరపఱచెను ?
5. టిప్పు సుల్తానుకు విరోధముగ గడపటి యుద్ధములో హైదరాబాదు యెట్లు పాల్గొనెను? దానికి ప్రతిఫలముగ దక్కనుకు ఏమి దొరికెను ?

అధ్యాయము 14

1. సింధియాయొక్క, హోల్కారుగారియొక్క అపజయమునకు తరువాత హైదరాబాదుకు ఏభాగమ్ము మరల దొరికెను ?
2. మహారాజా చందూలాల్ మంత్రిగా నుండినపుడు వారి ప్రభుత్వమును వర్ణించుము.
3. నవాబు సికందరుజా బహాదరుగారి కాలములో ఆంగ్లేయులు తమ స్వాధీనము చేసికొనిన దక్కనుకుచేరిన ప్రదేశములను నవాబు నాసరుద్దౌలా బహాదరుగారు ఎట్లు నశింపజేసిరి ?
4. బరారును గురించి ఆంగ్లేయులకును హైదరాబాదునకును మధ్య ఏర్పడిన మొదటి ఒడంబడిక షరతులను వ్రాయుము.

అధ్యాయము 15

1. క్రీ శ. 1857 లో జరిగిన గొప్ప తిరుగుబాటును గురించి నీకు తెలిసినంత వ్రాయుము.

2. తిరుగుబాటు అణంచబడిన తరువాత బ్రిటిశు ఇండియా ప్రభుత్వమున ఎట్టిమార్పులు ఆయెను? తన నమ్మకమైన సేవకొరకు ఏమి చిక్కెను.

3. నవాబు మొదటి సర్ సాలారుజంగుగారి ఏర్పాటులను సంగ్రహముగ వివరించుము.

అధ్యాయము 16

1. హాజ్రతు గఫ్రాన్ మాకాను కాలములో మొదటి సర్ సాలారుజంగు చేసిన దేశసేవను గురించి వ్రాయుము.

2. "ఇంపీరియల్ సర్వీసు సైన్యమన" దేనికి పేరు? అది ఎప్పుడు స్థాపించబడినది?

3. హాజ్రతు గఫ్రాన్ మకాను కాలములో రాజ్యములో చేయబడిన ఏర్పాటులను గురించి నీవు ఏమి తెలియును ?

4. ఈక్రిందివానిని గురించి సంగ్రహముగ వ్రాయుము, హైదరాబాదు లెజిస్లేటివ్ కౌన్సిల్ (శాసనసభ) క్యాబినెట్ కౌన్సిల్; మోయినుల్మహాం, మూసినది వరద.

అధ్యాయము 17

1. ఆలాహాజ్రతు సుల్తానులులూం ఖుద్దుల్లా ముల్క్ గారి ప్రధానమంత్రుల పేర్లను వివరముగ వ్రాయుము.

2. "దాబెహాబుసూమత్" దేనికి పేరు?

3. నవాబుసర్ హైదరు నవాజుజంగ్ బహాదరుగారి కాలములో దక్కనుయొక్క ఆర్థికస్థితి ఎట్లు అభివృద్ధిఁనొందినది ?

4. మన ప్రభువుగారి కాలములో ప్రభుత్వము ముసల్మానులతోను ముసల్మానులు కానివారితోను ఏరీతిగా వర్తించుచున్నది?

5. మన ప్రభువుగారి "రజతోత్సవము" అనగా ఏమి అర్థము?

6. జామె ఉస్మానియా (ఉస్మానియా విశ్వవిద్యాలయము) యొక్క ప్రాముఖ్యమేమి ?

7. మన ప్రభువుగారి కాలములో చేయఁబడిన ముఖ్యమైన మారుమాటలను వివరించుము.

సమాప్తము.

1358 ఫ.

Printed & Published by:-

The National Fine Printing Press,

Vallabhdas Building, Charkaman, Hyd-Dn.

దొరకుస్థలము:—

సి. యన్. శెట్టి

బుక్ సెల్లర్ & పబ్లిషర్

చార్ కమాన్, హైదరాబాద్ (దక్కన్)

Deccan History (Telugu) Form I Rs. 1—10—0